

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 19, జూన్ 2025 | 16 పేజీలు


# మావోయిస్టులకు మరో బిగ్ షాక్..



## బంద్ నేపధ్యంలో అలజడి

మారేడుమిల్లి అటవి ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

కేంద్రకమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతి

అగ్రనేత చలపతి భార్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యురాలు అరుణ.. మరో దళ సభ్యురాలు అంజు

ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిక్ షాక్ తగిలింది.

2 లో..



ములుగు క్రైం బ్యూరో, ప్రభాతవార్త

## ఎసిబి వలలో చిక్కిన మరో అవినీతి తిమింగలం

**80వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డ - జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్**



రాష్ట్రంలో ఇటీవల పలు జిల్లాల్లో అధికారులు ఎసిబికి పట్టుబడుతున్నా అధికారుల్లో మాత్రం ఏటువంటి మార్పు రావడంలేదు. మహబూబాబాద్ జిల్లాలో వరుసగా ఎసిబి దాడుల్లో అధికారులు పట్టుబడుతున్నారు. జిల్లాలో సబ్‌రిజిస్టర్, ల్యాండ్ సర్వే శాఖలో మహిళా ఉద్యోగి, డిటివో అధికారి ఇంట్లో సోదాలు ఇలా వరుసగా దాడులు జరుగుతున్నా జిల్లాలో అధికారుల తీరు మాత్రం మారడంలేదు. ఈ క్రమంలో మహబూబాబాద్ విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఈ నరేష్ ఎసిబిలో చిక్కారు.

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త

16వ పేజీలో...

## జిల్లాలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జాడ ఎక్కడా..?

- మెడికల్ షాపుల్లో నకిలీ మందులు అరికట్టాలి
- శాంపిల్ మందులు అమ్ముకుంటున్న మెడికల్‌షాపులు
- జీఎంపీఎస్ మండల కమిటీ డిమాండ్



16వ పేజీలో...

2 లో..

## 40 కేసులు 400 ఫిర్యాదులు

అక్షరం ముక్కరాదు అక్రమాలకు కోదువ లేదు అధికార ప్రతిపక్షాలను ముప్పు తిప్పల పెడుతున్న ఘనుడు అదే బాటలో రెవెన్యూ పోలీసులు క్యూ కడుతున్న వైనం ఓ దళితుని చావుకు కారణమైనా చోద్యం చూస్తున్న పోలీసులు










# మావోయిస్టులకు మరో బిగ్ షాక్

ములుగు క్రైం బ్యూరో, ప్రభాతవార్త : ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిక్ షాక్ తగిలింది.ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారేడుమిల్లి మండలంలోని కింటుకూరు అటవి ప్రాంతంలో భుదవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ ఉదయ్ (బిరుసు ) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు (ఏఓబి ) సభ్యురాలు కేంద్రకమిటీ కమిటి సభ్యుడు చలపతి భార్య వెంకట లక్ష్మీ ్మ చైతన్య ఆలియాస్ అరుణ(రూపే )తో పాటు మరో దళ సభ్యురాలు అంజు లు మృతిచెందారు. మారేడుమిల్లి అటవిప్రాంతంలోని కొండ మెదలు చింతకూరు కొయ్యలగూడెం అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తు న్నారన్న సమాచారం తో రంపచోడవరం పొలీసులు గ్రేహండ్స్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో దళ సభ్యురాలు మృతిచెందారు. ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో మూడు తి 47 రైఫిల్స్ తోపాటు మందుగుండి సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.. మృతదేహాలను రంపచోడవరం వైద్యశాలకు తరలించనున్నారు..గాజర్ల రవి.. శాంతి చర్చల్లో కీలక నేగాజర్ల రవి ఆలియాస్ గణేష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం ఆయనపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది.నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి అంచెలంచెలుగా ఎదిగి కేంద్రకమిటీ సభ్యుడిగా ఏఓబి కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నారు.వైఎస్

### బంద్ నేపధ్యంలో అలజడి
### మారేడుమిల్లి అటవి ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్
### కేంద్రకమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతి
### అగ్రనేత చలపతి భార్య స్పెషల్ జోనల్ కమిటి
### సభ్యురాలు అరుణ.. మరో దళ సభ్యురాలు అంజు

రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004 అక్టోబర్ నెలలో జరిగిన శాంతిచర్చల్లో రవి కీలకపాత్ర పొషించారు.గణేష్ సోదరులు అశోక్ సారయ్యలు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసారు.సారయ్య గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందగా ఆశోక్ పొలీసులకు లొంగిపొ యాడు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పనిచేస్తున్నట్లు తెలిసింది.గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది..ముగిసిన అరుణ శకం.. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి భార్య అరుణ.ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాణిపాలెం గ్రామానికి చెందినది.అరుణ తల్లి మావి గతజలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందింది.నాలుగు దశాబ్దాల ఉద్యమంలో అనేక ఎన్ కౌంటర్లలో పాల్గొన్నది.తిరుపతి అలిపిరి ఘాట్ రోడ్డులో అప్పటి ఇప్పటి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడి ఘటనలో విశాఖ జిల్లా మాజీ ఎంఎల్ ఏ కొలారి సర్వేశ్వరరావు పాటు ఎంఎల్ ఏ హత్య ఘటనలతోపాటు అనేక ఎన్ కౌంటర్లలో ఈమె ప్రమేయం ఉన్నట్లు చెబుతారు.మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలి ఏవోబి కమిటీ మెంబర్ ప్రస్తుతం పనిచేస్తుంది. అరుణ భర్త మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి జనవరి 20న చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందాడు.భర్త మృతిచెందిన ఐదునెలలకే అరుణ మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ మృతిచెందడం గమనార్హం..



చలపతి, అరుణ (ఫైల్ ఫొటో')



గాజర్ల రవి ఆలియాస్ గణేష్



అరుణ (ఫైల్ ఫొటో')

# జగిత్యాల జిల్లా వాసి ఇజ్రాయిల్‌లో మృతి

### యుద్ధం జరుగుతున్న ప్రదేశంలో బాంబుల శబ్దం
### గుండెపోటుతో రవీందర్ మృతి.. మృతదేహాన్ని త్వరగా
### తెప్పించాలి కుటుంబ సభ్యులు వేడుకోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇజ్రాయెల్ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న ప్రదేశంలో తీవ్రంగా బాంబుల శబ్దం రావడంతో గుండెపోటుతో ఇజ్రాయిల్‌లో జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.. బతుకుదెరువు కోసం ఇజ్రాయెల్ వెళ్లిన రవీందర్ బాంబుల శబ్దం ఎక్కువ కావడం గుండెపోటు వచ్చి మృతి చెందాడు... ఇజ్రా యిల్ నుండి తన మిత్రుల



ద్వారా మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల కు సమాచారం అందటంతో ఇంటి వద్ద కన్నీరు మున్నీరు అవుతున్నారు... ఇప్పటికే ఇజ్రాయెల్ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో విమాన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.. దీంతో రవీందర్ కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం కోసం ఆందోళన చెందుతున్నారు. పేదరిక కుటుంబం కాగా బతుకు దెరువు కోసం అప్పులు చేసి ఇజ్రాయెల్ వెళ్లాడు. చేసిన అప్పులు కూడా తీర్చుకోకపోవడం అకస్మాత్తుగా మృతి చెందడంతో అప్పులు ఎలా తీర్చాలి అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయిల్ లో మృతి చెందటంతో అతని నీ చివరి చూపు చూసుకునేందుకు కుటుంబ సభ్యులు ఎదిరి చూస్తున్నారు.. ప్రభుత్వం మృత దేహాన్ని త్వరగా తెప్పించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు..

# 40 కేసులు 400 ఫిర్యాదులు

### అక్షరం ముక్కరాదు అక్రమాలకు కోదువ లేదు
### అధికార ప్రతిపక్షాలను ముప్పు తిప్పల పెడుతున్న ఘనుడు
### అదే బాటలో రెవెన్యూ పోలీసులు క్యూ కడుతున్న వైనం
### ఓ దళితుని చావుకు కారణమైనా చోద్యం చూస్తున్న పోలీసులు

**వరంగల్ క్రైం జూన్ 18 ప్రభాతవార్త :** చదువులో అక్షరం ముక్క రాకపోయినా భూకబ్జాల్లో పిహెచ్ డి చేసాడు. అక్రమ దస్తావేజులు సృష్టించి అధికారులను తప్పుదారి పట్టించాడు. కేసులు ఎన్నైనా పిర్యాదులు ఎన్నైనా అంగభలం ఆర్థిక భలంతో నెట్టుకొస్తున్నాడు. అధికార ప్రతిపక్షాల నాయకులతో కలిసి అంటకాగుతూ భూ భాధితులమీద పైచేయి సాధిస్తున్నాడు. కులం మాటున రాజకీయం మాటున పెద్దమనిషిగా చెలామని అవుతూ పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నాడు. అధికారుల అండతో అధికార పార్టీ అండ దండలతో భూ భాధితులను బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇటీవల జరిగిన ఓ బెదిరింపు సంఘటనతో మృతి చెందిన పోలేపాక కుమారస్వామి అనే దళితుని ఆత్మహతి సజీవ సాక్ష్యంగా దర్శనం ఇస్తుంది.ఎన్నో పిర్యాదులు వరంగల్ ఉర్సు రెవెన్యూ విలేజ్ ప్రాంతంలో మూడు దశాబ్దాలుగా భూ కబ్జాలకు పాల్పడుతున్న బండి కుమార్ స్వామి అనే వ్యక్తిపై ఇప్పటికే వందల్లో ఫిర్యాదులు చేసినట్టుగా బాధితులు ఆరోపిస్తున్నారు. గత యేడు ఒకే రోజు 26 మంది భూ బాధితులు నగర సిపికి ఫిర్యాదు చేయడం కుమారస్వామి బాధితుల పర్యంతం అర్థమవుతుందని చెబుతున్నారు. స్థానికంగా వ్యవసాయం చేయటం కారణంగా చుట్టుపక్కల పొలాలు భూములను నకిలీ దస్తావేజులు తయారు చేయించి కబ్జాలకు పాల్పడినట్టు ఆరోపిస్తున్నారు. అధికారులను తప్పుదారి పట్టించి అంగభలం ఆర్థిక బలం ఉపయోగించి అక్రమ రికార్డులకు వచ్చినట్టుగా చెబుతున్నారు. ఇదే అదునుగా భూభాదితులను బెదిరింపు పాల్పడుతున్నట్టుగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్షరం ముక్క రాకపోయినా కోట్ల రూపాయల భూములను కబ్జాలు చేసి అధికారులను సైతం ముప్పు తిప్పలు పడుతున్నట్టుగా స్థానిక నేతలు నాయకులు వ్యాపారస్తులు చర్చించుకుంటున్నారు.కేసులపై నిరక్ష్యంల్ల భూ కబ్జాదారుడు కుమారస్వామి పై వచ్చిన ఫిర్యాదులు కేసుల విషయంలో ప్రభుత్వ అధికారులు నిరక్ష్యంల్ల వహించడం ద్వారా ఇలా రెచ్చిపోతున్నాడని బాదిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఎన్ని కబ్జాలు చేసినా కేసులు పెట్టి వదిలి పెట్టడంతో దర్జాగా కబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఒకే వ్యక్తిపై జిల్లా కోర్టులో హైకోర్టులో ఇప్పటికే సుమారు 40 కేసులు నడుస్తున్నాయి అంటే అవతలి వ్యక్తి ఎలాంటోడు అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. ఇటీవల ఓ భూ వివాదంలో దళిత వ్యక్తిని బెదిరింపులకు పాల్పడడంతో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సజీవ సాక్ష్యంగా కనిపిస్తుందని అంటున్నారు. ఓ దళిత వ్యక్తి ఆత్మ హుతికి కారణమైన వ్యక్తిని ఇప్పటికి వారం రోజులైనా అరెస్టు చేయక పోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిందితునికి అండగా ఉండి ఆంటీస్పేట్ బేల్ వచ్చేంత వరకు పోలీసు శాఖ సహకరిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇలాంటి భూకబ్జాదారున్ని తక్షణమే కేసులు పెట్టి జైలుకు పంపించక పోతే మరణ కుటుంబాలు భలి అవుతాయాని హెచ్చరిస్తున్నారు

# బాసటగా నిలిచిన భరోసా

### విడతలవారీగా ఖాతాల్లో జమ
### కొత్త పట్టాలు పొందిన రైతులు దరఖాస్తులు
### చేసుకునేందుకు నేడు తుది గడువు
### సరిపడ కేటాయించని యూరియా
### రైతులకు తప్పని తిప్పలు
### ఊపందుకుంటున్న వానాకాలం వ్యవసాయ పనులు

**మహబూబాబాద్, బ్యూరో, ప్రభాతవార్త :** మృగశిర కార్తె ప్రవేశించి వారం రోజులు గడిచింది. తొలకరి పలకరించింది. తేలికపాటి వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. వానాకాలం వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. దుక్కులు దున్ని జీలుగ విత్తనాలు చల్లారు. మరో నెల రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెట్టుబడి అవసరం. రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఎకరానికి 6000 రూపాయలు ఈనెల 16న జమ చేసింది. ముందుగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పైకాన్ని ఖాతాల్లో జమ చేసింది. విడతల వారీగా పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వము, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ప్రభుత్వము విడుదల చేసిన రైతు భరోసా పైకం రైతులకు బాసటగా నిలిచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు రైతు భరోసా పైకం ఖాతాల్లో జమ అయ్యాయి. ఐదు ఎకరాలు భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయనున్నారు. అదేవిధంగా ఈనెల 5 లోపు కొత్తగా వ్యవసాయ భూములకు పట్టాలు పొందిన రైతులకు రైతు భరోసా వర్తింపజేసేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. వీరంతా ఈనెల 18 లోపు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల గడువు పూర్తి అయిన తర్వాత విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 6.19 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనర్హులను గుర్తించి అర్హులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. కొత్తగా పట్టాలు పొందిన వారికి కూడా రైతు భరోసా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బ్యాంకుల వివరాలు ఇవ్వని రైతులను గుర్తించి వారి నుంచి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. వివరాలు ఇవ్వకపోవడంతో రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ అధికారులు తప్పులు జరగకుండా పరిశీలించి రైతు భరోసా అందేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. రైతులకు విత్తనాలు, ఎరువులు సరిపడా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాకు యూరియా కేటాయింపులో కోత విధించడంతో రైతులకు ఈ వానాకాలం లో ఇబ్బందులు ఎదురుకానున్నాయి. యూరియా వాడకాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే యూరియా కేటాయింపులు కోత విధించింది. అయితే యూరియా రైతులకు పంపిణీ చేసే విషయంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. డీలర్లకు కొత్త ఈపాస్ యంత్రాలను అందజేశారు. యూరియా కొనుగోలు చేసుకునే రైతులు తమ సెల్ ఫోన్ కు వచ్చిన ఓటీపీని డీలర్ కు చెప్పాలి. లేనిపక్షంలో వేలిముద్ర వేయడం ద్వారా యూరియా తదితర ఎరువులు కొనాల్సి ఉంటుంది. యూరియా పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాయితీతో అందిస్తున్నందున సక్రమంగా వినియోగం జరిగేలా కేంద్ర ప్రభుత్వము పకడ్బందీ చర్యలు చేపట్టింది. అంతేకాకుండా నీమ్ కోటెడ్ యూరియాను ప్రభుత్వము అందుబాటులోకి తెచ్చి వినియోగించేలా చర్యలు చేపట్టింది. అధికంగా యూరియా వాడడంతో రైతులు నష్టపోతున్నారు. అధిక యూరియా వాడకంతో జరిగిన నష్టాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు. ఎకరానికి రెండు బస్తాలు యూరియా అవసరముండగా నాలుగు బస్తాల వరకు వాడుకొనడంతో పంట నష్టం జరుగుతుంది. యూరియా వాడకంలో పాటించాల్సిన మెలకువలను కూడా రైతులకు వివరిస్తున్నారు. కాంప్లెక్స్ చెరువుల్లో నత్రజని ఉన్నందున యూరియాను మరి ఎక్కువగా కలిపి వాడకూడదని శాస్త్రవేత్తలు అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము సరిపడా యూరియా జిల్లాకు కేటాయించాలని కోరుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించే యూరియాలో కోత విధించింది. వానాకాలం పంటల సాగు కార్యాచరణ వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించారు.

## మండలాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మహాదేవపూర్/మహాముత్తారం, జూన్ 18, (ప్రభాతవార్త



మహాముత్తారం మండలం 21 కల్యాణ లక్ష్మీ చెక్కులు మరియు 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహదేవపూర్ మండలం 23 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పలిమెల మండలం 15 కళ్యాణ లక్ష్మీ చెక్కులు మరియు 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు మరియు భూపాలపల్లి మండలానికి 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు, మొత్తం 80 చెక్కులు 47 లక్షల 66 వేల రూపాయల విలువచేసే చెక్కులను మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. వాటికి సంబంధించిన వివరాలు.. కళ్యాణలక్ష్మీ మరియు సీఎంఆర్ఎఫ్ ద్వారా మహాముత్తారం మండలంలోని పెగడపల్లి, పోలారం, నిమ్మగూడెం, స్తంభంపల్లి (పిపి), యామన్ పల్లి, సింగంపల్లి, బోర్లగూడెం, కొర్లకుంట, కనుకునూర్, మరియు రేగులగూడెం, పలిమెల మండలంలోని దమ్మూర్, పలిమెల, పంకెన, నీలంపల్లి, లెంకలగడ్డ, పలిమెల, సర్వాయిపేట, ముకునూర్ మరియు మోదేడు, మహదేవ్ పూర్ మండలంలోని ఎడపల్లి, బొమ్మాపూర్, రాపల్లికోట, మహదేవ్ పూర్, బ్రాహ్మణపల్లి, సూరారం, అంబట్ పల్లి, మరియు ఇతర గ్రామాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి గౌరవ మంత్రి ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ లా ఏర్పాటు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

మహదేవపూర్, జూన్ 18, (ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి అంబల చంద్రమౌళి సూచనలతో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో మండలంలో రెండు గ్రామాలకు నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా చేకుర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చేకుర్తి రాజ లింగయ్య, కార్యదర్శి చేకూర్తి రాజబాబు, ప్రధాన కార్యదర్శి చేకుర్తి రాజయ్య, కోశాధికారి ఆయిల్ల మహేష్ మరియు సూరారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆయిల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి మండపల్లి విష్ణు, కార్యదర్శి మీసాల సాంబం, కోశాధికారి జిల్లెల అజయ్, ప్రచార కార్యదర్శి జిల్లెల రాజుగ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జులై 7న ఊరు ఊరులో దండోరా జెండా ఎగురవేసి సంబరాలు చేసుకోవాలని సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని కూడా జరుపుకోవాలని ఏబిసిడి వర్గీకరణ సాధించి పద్మశ్రీ అవార్డు తీసుకున్న మాన్యులు మందకృష్ణ మాదిగని బెల్లంపల్లి సురేష్ మాదిగ కొనియాడారు. ఈ గ్రామాల ఎన్నిక కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆయిల సమ్మ య్య, తోటపర్ల దుర్గయ్య, జిల్లెల్ల నాగరాజు, చింతకుంట్ల రాము, చింతకుంట సదానందం, చేకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్పీ రాజకుమార్ పదవీకాలం పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 (ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ పదవీకాలాన్ని మరొక సంవత్సరానికి పొడిగిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. డాక్టర్ రాజ్ కుమార్ ఉత్తర్వులను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నుంచి అందుకున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్ కుమార్‌ను అభినందించారు.



## గాజర్ల సోదరులది ఉద్యమ బాట

టేకుమట్ల జూన్ 18 (ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన ఒకేఒ కుటుంబానికి చెందిన ముగ్గురు గాజర్ల సోదరులు పీపుల్స్ ఉద్యమం బాట పట్టారు. గాజర్ల మల్లయ్య, కనకమ్మ దంపతులకు ఐదుగురు సంతానం గాజర్ల రామయ్య, గాజర్ల సమ్మయ్య, గాజర్ల సారయ్య ,గాజర్ల రవి, గాజర్ల అశోక్ కాగా ఇందులో ముగ్గురు కుమారులు అనగా గా జర్ల సార!!య్యఆజాద్!!భాస్కర్, ఉద్యమం పాట లో జరిగిన సింగిల్ విండో ఎన్నికల్లో గాజర్ల సారయ్య డైరెక్టర్ గా చేశారు. కాగా ఎన్నికల్లో సారయ్య ప్రత్యర్థి నల్ల కృష్ణారెడ్డి విజయం సాధించారు. కృష్ణారెడ్డి అప్రజా సామ్యంగా గెలిచారని సారయ్య ఆరోపించారు. డైరెక్టర్ గా ఓడిపోయానని ఆగ్రహం గా ఉన్న సారయ్య 1989లో పీపుల్స్ వార్లుచేరారు. తర్వాత అన్న బాటలోనే గాజర్ల రవి!!గణేష్!!ఉదయ్ 1992లో పీపుల్స్ వారిలో చేరారు. అన్నల బాటలోనే గాజర్ల అశోక్!!ఐతు కూడా పీపుల్స్ వారిలో చేరారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు పీపుల్స్ వారిలోకి వెళ్లారు. 2008లో ఏప్రిల్ 2న ఏటూరు నాగారం మండలం కాంతనపల్లి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో గాజర్ల సార!!య్యభాస్కర్!!ఆజాద్ ఆయన భార్య రమ మృతి చెందారు. 2015 డిసెంబర్లో దండక కారణ్య ప్రత్యేక జోన్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన గాజర్ల అశోక్!!ఐతు అనారోగ్య కారణాలతో పోలీసులకు లొంగి పోయారు. ఈరోజు తెల్లవారుజామున పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో గాజర్ల రవి!!గణేష్!!ఉదయ్ మృతి చెందారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపిడివో

పర్వతగిరి, జూన్ 18, (ప్రభాతవార్త



మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపివో శేషంజనేయులు బుదవారం పర్యవేక్షించి లబ్ధిదారులకు తగు సూచనలు అందించారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డీసీడీపీ పోస్టల్ సేవలపై అవగాహన

పర్వతగిరి, జూన్ 18, (ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరిలో డిసిడిపి(డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం)లో వరంగల్ నార్త్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎల్ సైదా, ఎంవో వేణుగోపాల్ పాల్గొని పోస్టల్ సేవల గురించి వివరించారు. విలేజిలో ఉండే చివరి వ్యక్తి వరకు పోస్టల్ పథకాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

పర్వతగిరి, జూన్ 18, (ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య అన్నారు. బుదవారం మండలంలోని బురుగుండ్ల గ్రామంలో ఎమార్పిఎస్ ఎంఎస్పి నూతన కమిటి ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా దీనికి ముఖ్య అతిథులుగా పర్వతగిరి మండల ఇంచార్జి గోలి సుధాకర్‌మాదిగ హాజరై మాట్లాడుతూ జులై 7న ఎంఆర్పిఎస్ 31 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం, మాదిగలకు ఆత్మగౌరవం తీసుకొచ్చిన మాదిగల మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపాక శ్రీనివాస్‌మాదిగ, చెరుకూరి కుమారస్వామిమాది, రాపాక రాఘవులు, చెరుకూరి అజయ్‌మాదిగ, రాపాక అఖిల్‌మాదిగ, రాపాక ప్రవీణ్‌మాదిగ, రాపాక వంశీమాదిగ, సిరిపురం శ్రీధర్‌మాదిగ, ఈదురు దేవేందర్‌మాదిగ, రాపాక అనిల్‌మాదిగ, రాపాక వెంకన్నమాదిగ, రాపాకస్వామిమాదిగ, రాపాక ముత్యాలు, రాపాక వంశీమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఓబీసీ చైర్మన్

నర్సంపేట, జూన్ 18, (ప్రభాతవార్త



మృతుడి కుటుంబాన్ని ఓబీసీ చైర్మన్ ఒర్సు తిరుపతి పరామర్శించారు. ఒర్సు సారంగం కుమారుడు ఒర్సు రాకేష్ స్వర్గస్తులైనారు. బుధవారం వారి కుటుంబాన్ని వరంగల్ జిల్లా బీసీ చైర్మన్ ఒర్సు తిరుపతి మరియు నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఒర్సు వెంకన్న, నాలుగో వార్డు ఇంచార్జ్ ఒర్సు రాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారాలు ఉంటాయని వారి సహాయ సహకారాలతో వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి కుమారుడు రాకేష్ పెద్దకర్మకి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు.

## కల్లు మండువ దగ్ధం

నర్సంపేట, జూన్ 18, (ప్రభాతవార్త



పట్టణ శివారు పాఖాల రోడ్డులో సాకరిమూల కల్లుమండువ బుదవారం సాయంత్రం దగ్ధమైంది. కల్లుమండువ పక్కనే ఉన్న వ్యవసాయ భూమిలో ఒక రైతు చెత్తను తగులబెడుతున్న క్రమంలో పక్కనే ఉన్న గౌడకులస్తుల కల్లుమండువ గుడిసె దగ్ధమైంది. ఇట్టి గుడిసెలో గీతకార్మికులకు చెందిన ముస్తాదులు, మోకులు, ఉగ్గం లొట్లు ఖాలిబూడిదయ్యాయి. సుమారు రూ.40వేల నష్టం జరిగినట్లు గీతకార్మికులు తెలిపారు. స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందివ్వడంతో ఫైరింజన్‌తో వచ్చి మంటలు ఆర్పారు.

## నవాబుపేట సబ్ స్టేషన్ కు శంకుస్థాపన.

చిట్యాల, జూన్ 18 (ప్రభాతవార్త:

మండలంలోని నవాబుపేట గ్రామ ప్రజల చిరకాల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. గ్రామానికి మంజూరైన 33/11 కే వి సబ్ స్టేషన్ కు జిల్లా కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు లాంఛనంగా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. గ్రామంలోని విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ను మంజూరు చేసిన సిఎండి వరుణ్ రెడ్డికి,పనులు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.






# అందాల పోటీలకున్న ప్రాముఖ్యత ఆరుగురి ప్రాణాలకు లేదా...?

**ఆరుగురు యువకులు చనిపోతే రెండు రోజులకు వస్తరా**

**చావులను రాజకీయాలతో ముడిపెట్టే సంస్కృతి ఎమ్మెల్యేది**

**సర్కారు ఇచ్చే లక్ష ఎక్స్‌గ్రేషియాను తిరస్కరించండి**

**బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రూ.5లక్షలు ఇప్పిస్తా**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మహాదేవపూర్, జూన్ 18, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో జరిగిన అందాల పోటీలకు మంథని ఎమ్మెల్యే ఇచ్చిన ప్రాముఖ్యత ఆరుగురు యువకుల ప్రాణాలకు ఇవ్వలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, తోగరి రక్షి త్, కర్నాల సాగర్ లు గోదావరి లో స్నానానికి వెళ్లి ప్రమాద శాత్తు గల్లంతై మృతి చెందగా వారి దశ దిన కర్మలో పాల్గొన్న ఆయన ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ నిరక్ష ్యం మూలంగానే ఆరుగురు యువకులు గోదావరిలో ప్రాణాలు కోల్పోయారని



అన్నారు. ఒకవైపు బరాజ్‌లో యువకుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టితే హైదరాబాద్‌లో అందాల పోటీల్లో మంథని ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన వివరించారు. రెండు రోజుల తర్వాత యువకుల ఇండ్లకు వచ్చి పరామర్శించి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తామని చెప్పి వెళ్లాడని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. మృతుల కుటుంబాల అవసరాలకు కనీసం రెవెన్యూ అధికారులు సైతం స్పందించలేదని, అక్కడ షామీయానాలు , నీళ్ల కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చావులను రాజకీయాలతో ముడిపెట్టి చూసే సంస్కృతి మంథని ఎమ్మెల్యేదని అన్నారు. మృతుల కుటుంబాలకు కేవలం లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, ఇతర రాష్ట్రాల్లో కోటి రూపాయాలు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉండి మంత్రి హోదాలో ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతైనా ఇప్పించవచ్చు కదా అని ఆయన అన్నారు. 50ఏండ్లుగా ఓట్లు వేసి అధికారం, పదవులు ఇప్పించే వారి పిల్లలు మృతి చెందితే శ్రీపాద ట్రస్టు ద్వారానైనా ఐదు లక్షల సాయం చేయవచ్చు కాదా అని ఆయన అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉండి ఉద్యమకారులు చనిపోతే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందించామని ఆయన తెలిపారు. మనసుంటే మార్గముంటదని, మన వాళ్లు అనుకుంటే ఏదైనా చేయవచ్చు కానీ మంథని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాడనే విషయం అర్థం అవుతోందన్నారు. రేపటి పౌరులుగా దేశానికి ఉపయోగపడే ఆరుగురు యువకులు మృతి చెందితే కనీసం సాయం చేసి ఆదుకోవాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం అందించే లక్ష ఎక్స్‌గ్రేషియాను మృతుల కుటుంబాలు తిరస్కరించాలని, మూడేండ్లలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వస్తుందని, వెంటనే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందిస్తామని, ప్రభుత్వం నుంచి రాకపోతే సొంతంగా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పరామర్శలు చేసి వెళ్లడం కాదు బాధిత కుటుంబాలకు ఓదార్పు కల్పించే విధంగా వ్యవహరించాలని, ఎన్ని కోట్లు ఇచ్చినా పోయిన పిల్లలు తిరిగి రారు కానీ కన్నవారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మహదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యుల నిరక్ష ్యంతో రాళ్లబండి నాగరాజు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. పరామర్శలో పుట్ట మధు వెంట బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

*కాటారం, జూన్ 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర గోపి నాయక్, ఉపాధ్యాయులు రేపాల వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి డి. రాజశేఖర్, మాజీ సర్పంచ్ గుంటి రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన పక్కల సడవలి

*మహాముత్తారం, జూన్ 18, ప్రభాతవార్త*



ఇటీవల కాటారం డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహాముత్తారం మండల సమస్యలపై డిఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు పర్శవేన సమ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

*మహాముత్తారం, జూన్ 18, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని వజినేపెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెల్దండి హనుమంతు ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్ట్, బ్యాడ్జెస్ లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ హాజరై పిల్లలకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డ్రెస్ కోడ్ ఆకర్షణీయంగా ఉండాలనే సదుద్దేశంతో పంపిణీ చేస్తున్నందుకు వజినేపెల్లి ప్రాథమిక పాఠశాల టీచర్స్ ను అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫార్మ్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనంను వినియోగించుకొని శ్రద్ధగా చదివి విద్యావంతులు కావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు రాచపల్లి రాజేంద్రప్రసాద్, వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన నిరుపేద యువకుల కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

**మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

*మహదేవపూర్, జూన్ 18, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ జూన్ 7 రోజున అంబటిపెల్లి మేడిగడ్డ గోదావరిలో పడి ఆరుగురు యువకులు చనిపోవడం చాలా బాధాకరం చనిపోయిన మృతులు పట్టి మధుసూదన్, పట్టి శివ మనోజ్,కర్ణాల సాగర్, తాగరి రక్షి త్ లు మరియు కోర్లకుంట గ్రామంలోని ఇద్దరు మృతుల కుటుంబలకు భారతీయ జనతా పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.అలాగే మేడిగడ్డ ప్రాజెక్ట్ వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చెయ్యకపోవడం, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చెయ్యకపోవడం వల్లే వారు నీటిలో మునిగి చనిపోయారని,వీరి మృతికి రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష ్యమే కారణం అని అన్నారు. మంథని స్థానిక శాసనసభ్యులు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఒక్కొక్క మృతిని కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబం లో అర్హులైన వారికీ ఉద్యోగం కేటాయించి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మాజీ మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, సూరం మహేష్, గుజ్జుల శంకర్, కొక్కు శ్రీను, లింగంపల్లి జోగేష్, వంశీధర్ రావు, కొక్కు రాకేష్, ఓడేటి బాలిరెడ్డి, కుమార్ యాదవ్, దుర్గం తిరుపతి, శ్రీశైలం, సురేష్, సతీష్ మరియు మండల బూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారిని శ్రీజ**

*మల్హర్ రావు, జూన్ 18, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వివిధ వివిధ రెవెన్యూ గ్రామాల పరిధిలో నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులు వర్షకాలం 2025 రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని బొల్లపల్లి శ్రీజ కోరారు.రైతు భరోసా పథకం కోసం కొత్తగా దరఖాస్తు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచించిన ఫారం, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ లతో ఈనెల 20వ తేదీ లోపు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారులకు సంప్రదించాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజులుగా మండల పరిధిలోని 6924 మంది రైతులకు 5,88,25,780 రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఏవో తెలిపారు.

## చిట్యాల లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*చిట్యాల, జూన్ 18ప్రభాతవార్త :*

చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామం లో పెద్దమ్మ తల్లి కి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజుల ఇంటి ఇల వేల్పు అయినా పెద్దమ్మ తల్లికి ప్రతి ఇంటి నుండి బోనం ఎత్తుకొని డబ్బులు సప్పుల్ల తో ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి మొక్కులు అప్పగించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. పిల్లా పాపాలని చల్లంగా చూడా లని , ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ముక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల కుటుంబాలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాలలో వరంగల్ ఎంపీచే అభివృద్ధి కార్యక్రమాలు



*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 18:*

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామం శివారులోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో 25లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు మరియు 3లక్షల 50వేల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను అలాగే ముప్పారం గ్రామంలో 27లక్షల కూడా నిధులతో నిర్మించిన సిసి డ్రైన్ మరియు 20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ డా.కాడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.వంటగదిలో భోజనం, బియ్యం, కూరగాయలతో పాటు వంట సరుకులు, వసతులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్యను అందిస్తానని వారిని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, పీఆర్ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్, ఏఈలు, మెడికల్ ఆఫీసర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు పంట సాయం అందేనా

## కౌలు రైతుకు సర్కార్ చేయూతనిచ్చేనా.

*(పరకాల ప్రభాత వార్త)*

ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికి రైతుభరోసా అందిస్తామని ఓ వైపు సర్కార్ చెబుతున్నా ఈ సొమ్ములు మా చేతికి అందుతాయా అనే మీమాంసంలో అంతర్మథనంలో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది.ఎకరాతో అవసరంలేదంటున్నప్పటికి కేవలం రెండు ఎకరాలు మాతమే ఉన్న రైతుకు మాత్రమే రైతు భరోసా పడుతుందని కాంగ్రెస్ వర్గాలనుండి వినిస్తున్న మాటలతో అన్నదాతలు బేంబేలెతిపోతున్నారు.ఇదిలాఉండగా మొత్తానికి రెండెకరాలు ఉన్న రైతు మాత్రం ఎలాంటి మానసికంగా ఆందోళన చెందకుండా భరోసాతో తమ వ్యవసాయపనుల్లో నిమగ్నమవుతున్నారు.ఎకరలతో సంబంధం లేకుండా అందరికీ రైతు భరోసా...!! తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నట్లు జరుగుతున్న ప్రచారంతో ఓకింత ధైర్యంతో ఉన్నారు. ఈ శుభవార్తను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతాంగం సంబరంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఈ పథకం అమలుతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది. ఎకరాలతో సంబంధం లేకుండా.. అర్హులైన రైతులందరి ఖాతాల్లో ఎకరానికి ఒక్క సీజన్ కు రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా అన్నదాతలు చెప్పుకుంటునారు.. రైతు భరోసా.. సమగ్ర పంట పెట్టుబడి సహాయం..కౌలు రైతుకు చేయూనిచ్చెనా..! ఇదిలా ఉండగా వ్యవసాయభూములు కౌలుకు తీసుకుని సాగు చేసున్న రైతులకు రేవంత్ సర్కార్ లో చేయూత లభిస్తుందా అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కౌలు రైతుకు సాయం అందించలేమని ఖరాఖండిగా చెప్పడంతో ఈ ప్రభుత్వంలోనైనా సాయం దక్కుతుందా అనే ఆశతో ఎదురుచూసున్నారు.ఎందుకంటే కౌలుకు పొందిన భూమి ఈ రైతుకు భూయజమాని ఎలాంటి పత్రం ఇవ్వకపోవడంతో తమకు ప్రభుత్వసాయం ఎలా అందిస్తారని మదనపడుతున్నారు.ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఓ ప్రకటన చేసి కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేసున్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

*పరకాల జూన్ 18 (ప్రభాత వార్త*

)తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం క్రింద పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయడం పట్ల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం క్రింద డబ్బులు జమ అవుతాయని ప్రకటించి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వుంటుందని స్పష్టం చేశారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతులందరికీ వారి ఖాతాల్లో ఎకరాకు రూ.6,000 చొప్పున జమ చేసేందుకు నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ, యావత్ రైతాంగానికి తీపి కబురు అందించారన్నారు.ప్రజా పాలనలో వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని రైతులకు ఆర్థికంగా చేయూత అందించి వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు.



ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మంత్రి వర్గానికి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టీపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

*పరకాల జూన్ 18 (ప్రభాత వార్త*

)ప్రతిరోజు యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవిస్తామనీ యోగ గురువు కొలుగూరి రాజేశ్వరరావు అన్నారు.పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగావాక్ నిర్వహించి యోగా ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉదయం, సాయంత్రం విధిగా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవనం సాగిస్తారని అన్నారు.యువత, విద్యార్థులు, ప్రజలందరూ కూడా ప్రతిరోజు యోగా చేయటం వల్ల స్థిరమైన ఆలోచనలు కలుగుతాయని, షుగర్, బిపి, థైరాయిడ్ లాంటి జబ్బులకు దూరం కావచ్చని, నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన అన్నారు. మానసిక ఉల్లాసం, మనోధైర్యం కూడా యోగ వల్ల కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాతో 100 సంవత్సరాల పైన బ్రతికిన వారు ఎందరో ఉన్నారని ఆయన అన్నారు. యోగా నిత్యం చేయవలసిన ప్రక్రియ అని, మన జీవన విధానంలో ఒక భాగం అని సూచించారు.



# ఇందిరమ్మ ఇల్లు మా నిరుపేద తలుపు తట్టేనా

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 18*

రాయపర్తి టౌన్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల అయోమయం దేవుడు కరుణించినా పూజ ారి అడ్డగించినట్లు ఉంది రాయ ుపర్తి టౌన్ లోని ఇంది రమ్మెండ్ల పరిస్థితి ఇందిరమ్మ ఇండ్లు రాయపర్తి మండలంలో బేస్మెంట్ లెవెల్ కి వెళ్లినా కూడా రాయపర్తి టౌన్ లో ఇంకా ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ లిస్ట్ అవుట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఫైనల్ లిస్ట్ 65 మందికి నిరుపేదలకు బిలో ప్రాపర్టీ లెవెల్ లో ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇల్లు సాంక్షన్ చేయవలసి ఉంది. కానీ ఇప్పటివరకు కూడా ఇంకా ఇవ్వకుండా ఉండడానికి కారణం ఏమిటి? అనేది లబ్ధిదారులు కి అయోమయానికి గురిచేస్తుంది. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందో రాదు అని నిరాశ తో ఉన్నారు.నిరుపేదలు బిలో ప్రాపర్టీ లెవెల్ లో ఉన్నవారు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాయపర్తి టౌన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఏ లాంటి అవకతవకలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మాకు తొందరగా ఇల్లు వస్తే కట్టుకొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని మా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.






# పోతిరెడ్డి పల్లె పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి

*.రాయపర్తి ప్రభాతవార్త జూన్ 18*



పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలోని పోతి ఒడ్డిపల్లి గ్రామం మరియు దరియా తండా గ్రామాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాల గ్గొన్నారు. గ్రామ ప్రజల మధ్యకి వెళ్లి, వారి సమస్యలు స్వయంగా విని, ప్రాముఖ్యత కలిగిన అంశాలను గుర్తించి స్పందించారు.ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా, తమ గ్రాస్పందించారు వారి దృష్టికి తీసుకువచ్చారు. వారు గ్రామ వీధుల్లో నడుచుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ముచ్చటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,పల్లెబాట ద్వారా ప్రజల గడపకు చేరి వారి మనసును తెలుసుకోవడమే మా ప్రభుత్వం లక్ష ్యం. పోతిరెడ్డిపల్లి, దరియా తండా గ్రామాల్లో పర్యటించడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. ఇక్కడి ప్రజలు తాగునీటి సమస్యలు, రహదారి అభివృద్ధి, అన్నింటినీ ఆవలోకించాను. వీటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే గారితో చర్చించి చర్యలు తీసుకుంటాను.పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి అత్యంత కృషితో పనిచేస్తున్నారు. వారి నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. చిన్న వయసులోనే వారు చూపిస్తున్న ప్రజాప్రేమ, సేవా భావం అభినందనీయం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల తరపున సమస్యలను వినిపించగా, శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి వాటిని సమర్థంగా సమాధానమిస్తూ హామీలు ఇచ్చారు.

# దోస్త్ 3 ఫేజ్ డిగ్రీ అడ్మిషన్లకు నేడే చివరి రోజు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 18 :*

స్థానిక పింగిలి ప్రభుత్వ కళాశాల డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియలో దోస్త్ పేజ్ 3 రిజిస్ట్రేషన్ జూన్ 19న ముగు స్తుందని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలిపారు. దోస్త్ 3వ ఫేజ్ రిజిస్ట్రేషన్ !! వెబ్ ఆప్షన్ లు జూన్ 19వరకు చేసుకోవాలని,ఫేజ్ 3 సీట్ అలాట్మెంట్ జూన్ 23న జరుగుతుందని,ఫేజ్ 3 ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 23 నుంచి 28 వరకు చేసుకోవాలన్నారు. కళాశాలకు వచ్చి ఉచితంగా దోస్త్ ద్వారా బి.ఎ,(తె.మీ !! ఇం.మీ) బికాం(కంప్యూటర్స్ ఇం.మీ),బి.కాం (ఈ కామర్స్ ఇం. మీ ),,బి.బి. ఎ (ఇం.మీ )బి.ఎస్సీ (ఫిజికల్ సైన్స్ ఇం.మీ) బి.ఎస్సీ (లైఫ్ సైన్స్ ఇం.మీ), బి ఎస్సీ (హెల్త్ కేర్ మేనేజ్మెంట్)లలో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలకై నోటిఫికేషన్ విడుదల

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 18 :*

సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోకల బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ స్టడీ సెంటర్లో 2025 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ ప్రకటన విడుదలైందని కోర్సు కోఆర్డినేటర్ సుంకరి జ్యోతి తెలిపారు .ఇందులో భాగంగా రెండు సంవత్సరాల ఎమ్ ఏ ( తెలుగు, ఆంగ్లం, హిందీ, ఉర్దూ, హిస్టరీ ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ ) ఎంకాం, ఎంబీఏ ఎమ్మెస్సీ ( అప్లైడ్ మ్యాథమెటిక్స్,బాటని,జువాలజీ,కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎన్విరాన్మెంటల్ సైన్స్ )లతో పాటు ప్రొఫెషనల్ కోర్సులైన బి ఎల్ఐ ఎస్ సీ, ఎం ఎల్ ఐ ఎస్సీ మరియు వివిధ రకాల ఒక సంవత్సరం డిప్లమో కోర్సులు కలవు. ఆసక్తి కల అభ్యర్థులు ఆగస్టు 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సూచించారు.

# చిన్న నిరక్ష్యంల్లో విలువ చిన్నారి ప్రాణం




### డయేరియా నిర్మూలనకి సమిష్టి కృషి చేయాలి ఈ.పి ప్రేమలత,సిడిపిఓ.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** బుధవారం ఏటూరునాగారం ఐటిడిఎ సమావేశ మందిరంలో ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా డయేరియా నిర్మూలనకొరకు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలను సమాయత్తం చేయడం కోసం వారికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల నుండి డిఆర్డిఏ,ఐకెపిల ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులకు కూడా ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయంలో ఓ ప్రత్యేక కార్యక్రమంలో డయేరియా నిర్మూలనపై కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐసిడిఎస్ సిడిపిఓ ప్రేమలత మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం కావున ఎన్నో రకాల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సీజనల్ వ్యాధుల్లో ముఖ్యంగా చిన్నారుల్లో డయేరియా అనేది అతి సామాన్యంగా కనిపించే అత్యంత ప్రమాదకరమైన సమస్య అని హెచ్చరించారు. సాధారణ ఓ ఆర్ ఎస్ ద్రావణం,జింక్ టాబ్లెట్ లను సకాలంలో వినియోగించడం ద్వారా ఈ డయేరియాను చాలా అద్భుతంగా నివారించవచ్చని తెలిపారు. చిన్న నిరక్ష్యంల్లో విలువ చిన్నారి ప్రాణం కాబట్టి క్షేత్ర




స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీచర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు వారి చేతులను పరిశ్నుభ్రగా ఉంచుకునేలా అంగన్వాడీ టీచర్లు ఆయాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న మనమంతా "స్టాప్ డయేరియా" అనే నినాదాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని మనమంతా పని చేద్దామని ఆకాంక్షించారు.అనంతరం వైద్య అధికారి అంగడి సుమలత మాట్లాడుతూ వచ్చేది వ్యాధుల సీజన్ కాబట్టి క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అయిన ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసుకొని క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. వానలు మొదలు కాగానే ముఖ్యంగా చిన్నారులు అధికంగా ఇన్ఫెక్షన్ల భారిన పడే ప్రమాదం ఉంది, అందులో ముఖ్యంగా డయేరియా సమస్య అతి ముఖ్యమైనదన్నారు. అలాగే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వంటి వివిధ వ్యాధుల బారి నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే ముందు జాగ్రత్త అనేది అత్యంత ప్రభావితమైన మందుగా భావించి తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతే చాలా ముఖ్యంగా అని ప్రజలను అవగాహన పర్చాలని సూచించారు.

అనంతరం యోగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రేమలత మాట్లాడుతూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆనందం, ఆరోగ్యం మరియు ఆత్మ జ్ఞానం లతో వసుదైక కుటుంబంగా జీవిద్దామంటూ, ఆరోగ్యానికి మెట్లు ఆహారపు అలవాట్లే అని అన్నారు. చివరగా అంతర్జాతీయ దశాబ్ది యోగా దినోత్సవాలను పురస్కరించుకొని యోగా గురూజీ యోగి రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగా ప్రాముఖ్యత పై వివరించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఆరోగ్యకర ప్రపంచాన్ని నిర్మించడానికి ఐక్య భావన, సమగ్ర దృష్టి, సమ భావనలతోని ప్రపంచ దేశాలు ముందుకు వెళ్ళగలిగితే ఆరోగ్య కర ప్రపంచాన్ని నిర్మిస్తూ మళ్ళీ విశ్వ గురుగా మన భారత్ ఆవిర్భవిస్తుంది అభిలషించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్లు శ్రీ విద్య, పుష్పవతి, ఏటూరునాగారం మండలం లోని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించి, ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమానికి వచ్చిన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమంలో హైపర్ టెన్షన్ డయాబెటిక్ టీబి సుఖ వ్యాధులు, హెచ్ఐవి వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దానితోపాటు వ్యాధులు రాకుండా శారీరక శ్రమ, ఆరోగ్య సూత్రాలను, ముందస్తు జాగ్రత్తలను పాటించడంతోపాటు పోషకాహార ఆహారాన్ని తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది వ్యాధులు దరిదాపులకు రాకుండా ఉంటాయని వివరించారు.వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తులకు వెంటనే మందులను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రామచంద్రాపూర్ సెంటర్లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి , సకాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి ఆరోగ్యవంతమైన పిల్లలుగా తయారు చేసే బాధ్యత ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలపై ఉన్నదని వివరిస్తూ,ఇమ్యునైజేషన్ డ్యూ లిస్టును,వ్యాక్సిన్ వి.వి.ఎం., కండిషనింగ్ ఐస్ పాక్స్,రిజిస్టర్ లను,పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ,వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో, ప్రతి ఆశా కార్యకర్త వారానికి, ఒక ఇంటిని సుమారు రెండు పర్యాయాలు సందర్శించి,దోమల లార్వా కంటైనర్లను తొలగించి,నీటి నిలువలపై మూతలు పెట్టించడం,మురికి కాలువలపై గ్రామ పంచాయతీ సిబ్బందితో స్ప్రేలు చేయించడం, నీటినిలువలపై ఆయిల్ బాల్ వేయించడం లాంటి చర్యలను చేపట్టాలని సిబ్బందికి వివరించారు. దానితోపాటు సాయంత్రం కాగానే ఇంటి తలుపులు కిటికీలు మూసివేసి ఉంచాలని ప్రతి వ్యక్తి ఫుల్ హాండ్స్ దుస్తులను వేసుకోవాలని మస్కిటో కాయలను వాడడం లాంటి విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్, హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది ఆరోగ్య కార్యకర్త శ్రీలత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లాలోని 10 మండలాల అధికారులు,ఏపిఎంలు, పంచాయితి సెక్రటరీలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్దిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు.లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు.గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు,మండల అధికారులు, ఏపిఎంలు, సిసిలు, పంచాయతీ కార్యదర్శిలు,తదితరులు పాల్గొన్నారు.



## ఇంచర్ల ఫంక్షన్ హాల్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ఘట్టమ్మ నుండి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరు కావాలి

### కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్

**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :**ఈనెల 19 గురువారం రోజురాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ఇంచర్ల ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద భారీబహిరంగ నిర్వహిస్తున్నామనీ కాంగ్రెస్ పార్టీ ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పవుడాల ఓం ప్రకాష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఉదయం 9 గంటలకు ములుగు గట్టమ్మతల్లి ఆలయం వద్ద నుంచి భారీగా బైక్ ర్యాలీతో ఇంచర్ల ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని ఆయన కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు,సంక్షేమశాఖ మంత్రివర్యులు ధనసరి. అనసూయ (సీతక్క), ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుఉదయ్ భాను చెబ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుజక్కిడి.శివచరణ్ రెడ్డి,టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ ఛైర్మన్ సామ.రామ్మోహన్ రెడ్డి వస్తున్నారు.కావున ములుగు జిల్లాలోని రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల నాయకులు తప్పక హాజరు కాగలరనీ ఓం ప్రకాష్ పేర్కొన్నారు.



## ములుగు ఇన్చార్జి డిఈవోగా వాసంతి

### 19 న బాధ్యతల స్వీకరణ

**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా హనుమకొండ డిఇఓ వాసంతినీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన జి. పానిని రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన నేపథ్యంలో అతడిని సస్పెండ్ చేశారు. ఈ నేపద్యంలో హనుమకొండ డిఈఓ గా విధులు నిర్వహిస్తున్న వాసంతిని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారినిగా



ఫుల్ అడిషనల్ చార్జి అప్పగించుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈనెల 19న వాసంతి బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే వాసంతి గతంలో ములుగు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ఇండ్ల కేటాయింపుల్లో అవినీతి అక్రమలను అరికట్టాలి...
కౌలు రైతులకు వెంటనే రైతు భరోసా వర్తింప జేయాలి...
సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి ,,
మాజీ జడ్పీ చైర్ పర్సన్, బడేనాగజ్యోతి,



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 18** జిల్లాలలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో అర్హులైన నీరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు. జిల్లాలలో అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . అసలైన లబ్ధిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డబ్బులు చెల్లించిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆమె తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల అయినా కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని, కౌలు రైతులకు రైతు భరోసా వర్తింప జేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ కి వెన్నతో పెట్టిన విద్యనే అని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు దుండగుల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, మహిళా మండల అధ్యక్షురాలు సామ నాగక్క,బీరెల్లి మాజీ సర్పంచ్ జాజా చంద్రం, గ్రామ కమిటీ అధ్యక్షులు దాయ రోషన్న, మాజీ మండల ఉపాధ్యక్షులు పెనక విశ్వనాథం, జిల్లా నాయకురాలు ఇరుప విజయ, సమన్వయ కమిటీ సభ్యులు జాడి బాబురావు,సీనియర్ నాయకులు మోరే నరసింగరావు,భాషని సురేష్, బెజ్జూరి శ్రీకాంత్,బాగే రాములు, లక్ష్మణ్,బీరెల్లి సోషల్ మీడియాగడదాసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం వార్త

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ విధిగా ధరించాలి.ఎస్ఐ రాజకుమార్.




**ఏటూరునాగారం రూరల్,జూన్ 18, ప్రభాత వార్త :** ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏటూరునాగారం, చిన్న బోయినపల్లి, రొయ్యూర్, ముళ్లకట్ట, రామన్నగూడెం, రాంనగర్, శివాపురం, శాపల్లి, ̓శకర్రాజుపల్లి, చాల్పాక గ్రామాలలోని ప్రజలకు ఏటూరునాగారం పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక. గురువారం నుండి ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను. ట్రిపుల్ రైడ్ (ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు) ప్రయాణించరాదు. అలాగే వాహనాలకు సంబందించిన పేపర్స్ (ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు వాహన లైసెన్స్) తప్పని సరిగా కలిగి ఉండవలెను. గురువారం నుండి అనగా 19062025 నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మెట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

## యువత ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### సీఐ శ్రీనివాస్




**ప్రభాతవార్త ఏటూరు నాగారం జూన్ 18:** యువత ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సీఐ శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల యందు బుధవారం అభయ మిత్ర కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూములుగు జిల్లా ఎస్పీ డా"శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో అభయ మిత్ర కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం కింద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజల భద్రత భరోసా కొరకు అభయ మిత్ర అనే ఒక మంచి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శబరీష్ ప్రారంభించడం జరిగిందన్నారు, యువతనిషేధిత మాదక ద్రవ్య వ్యతిరేక చట్టంపై అవగాహన కలిగి ఉండాలని యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాల గురించి, సైబర్ క్రైమ్ గురించి, విద్యార్థులు గాంజా బోనఫిక్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో చదువుతూ తమ యొక్క ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్, ఎంఈఓ మల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**వాజేడు ప్రభాత వార్త** వాజేడు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.స్థానిక గ్రామ పంచాయతీ నర్సరీ నుండి వివిధ రకాల పండ్ల మొక్కలు,పూల మొక్కలు నీడనిచ్చే మొక్కలు మొత్తం 65 మొక్కలను విద్యార్థులు ఉపాధ్యాయులు నాటడం జరిగింది. కార్యక్రమానికి ముందుగా విద్యార్థులకు పర్యావరణ ప్రాముఖ్యత,మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించనైనది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక మొక్కను నాటి, సంరక్షి ంచాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య,రంగు ఆనంద్, నూనావత్ శ్రీకాంత్,బొగ్గం కుమార్ బాబు,కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి మ్మ,షిండే రాజేష్, అట్టం అమ్మాజీ రాణి,జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో పిల్లలను నమోదు చేయాలి

**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** అంగన్వాడిలో పిల్లలను నమోదు చేయించి వారి భవితకు బాటలు వేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కావ్య అన్నారు. ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ శిరీష ఆదేశాల మేరకు ములుగు లోని ప్రేమ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఎ.సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమానికి సూపర్వైజర్ కావ్య హాజరై మాట్లాడారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ములుగు సెక్టార్ పరిధిలో ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదులు పెంచేలా కృషి చేయాలని, 3 సం.లు నిండిన ప్రతీ పిల్లలకు ఆహ్లాదకరంగా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం కోసం అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్దులు నేర్పేలా అంగన అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సూపర్వైజర్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాల్లో వారానికి ఒకరోజు ఎగ్ బిర్యానీ కూడా అందించడం జరుగు తుందని తెలిపారు. తద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటపాటలతో చదువు నేర్చుకోవచ్చని,తల్లితండ్రులు కూడా డబ్బులు వృథా చేసుకోకుండా 52 రకాల ఆటవస్తువులతో ఆహ్లాదకర వాతావరణం లో తమ పిల్లల పూర్వప్రాథమిక విద్యను చదివించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లితండ్రులు, గ్రామస్థులు లబ్ధిదారులు అంగన్వాడి ఆయా ఐలమ్మ పాల్గొన్నారు.

# బుచ్చంపేటలో కాంగ్రెస్ నాయకుల వసూళ్లు

డబ్బులు ఇచ్చామంటున్న బాధితులు.

*మంగపేట జూన్18, ప్రభాతవార్త.*



మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరు నాగయ్య జంగం భానుచందర్ ఎడ్ల నరేష్, పల్లె శోభన్. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ మంత్రి సీతక్క పేరు, వాడుకుంటూ అక్క కుమారుడు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సూర్యం పేరు వాడుకుంటూ వారితో దిగిన ఫోటోలు అమాయకులకు చూపిస్తూ మాకు అక్కకు దగ్గర మేము చెప్పింది చేస్తదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని. యువ వికాసంలో లోన్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు వసూళ్లుచేస్తుంది వాస్తవమే అని బుచ్చంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను అని పగిడిపల్లి రవి ఆరోపించారు. తన కుమార్తె ఉషా కి యువవికాసం ఇప్పిస్తామని డబ్బులు అడిగారని ఒక 5వేలు ఫోన్ పే చేశామని తెలిపారు.పైగా వారే. మీటింగ్లు పెట్టి ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని పార్టీ ముఖ్య నాయకులను గ్రామ పేరును చెడగొడుతున్నారు అని వాస్తవంగా డబ్బులు తీసుకుంటే బయట పెట్టమని చాలెంజ్ విసురుతున్నారు అని రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన నా దగ్గరే కూడా యువ వికాసం ఇప్పి స్తామని పదివేల రూపాయలను కాటూరు నాగయ్య అడిగింది. వాస్తవము. నేను మొదటగా ఐదు వేల రూపాయలు ఫోన్ పే ద్వారా అందజేసింది. వాస్తవం. కాటురునాగయ్య అధ్యక్షుని హోదాలో ఉండి కార్యకర్తన నైన నా వద్దనే ఈ విధంగా అడిగి పేపర్లలో దొంగే దొంగలు అన్నట్టుగా పేపర్లో వాస్తవములు ఉంటే బయట పెట్టమని ప్రకటనలు ఇస్తున్నారు. అందువలన నేను బయట పెట్టకు తప్పడం లేదు. ఇట్టి విషయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య అన్న. వీరిపై చర్య తీసుకోకపోతే రానున్న ఎన్నికలలో బుచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్తి పరాభవము తప్పదు కావున వెంటనే వీరిపై చర్య తీసుకుని కాంగ్రెస్ పార్టీని నాయకుల మనోభావాలను కాపాడి రానున్న ఎన్నికలలో రానున్న ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీవిజయం సాధించుటకు సహకరిస్తారని కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ పథకాలు

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, జూన్ 18, ప్రభాతవార్త




స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ పథకాలు అన్ని నర్సంపే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.ఖానాపురం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం రెడ్డి పెద్దారంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ పథకాలు ఇస్తామంటూ హడావుడి కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారన్నారు. ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లని అన్నారు.ప్రతి రైతులకు ఎకరాకు 25వేల రూపాయలు బాకీ పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు.రైతులకు బాకీ పడ్డ మొత్తం రైతు భరోసా డబ్బులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా మరియు ఇతర సంక్షేమ పథకాలు ప్రజలకు అందివ్వాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలపైన ప్రజలు ప్రశ్నించాలన్నారు.ౖ ౖతులను ,మహిళలను, వృద్ధులను, విద్యార్థులను, యువకుల ను అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.గత 18నెలలుగా గ్రామాలలో పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగడం లేదన్నారు.కాంగ్రెస్ పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే గ్రామాలలో, తండాలలో పట్టణాలలో కనబడుతున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో నర్సంపేట నియోజకవర్గంను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచానన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా పాకాల-రామప్ప ప్రాజెక్టు, జిల్లా హస్పిటల్, మెడికల్ కళాశాల, పల్లె దావఖానాలు, గోదాములు, బీటీ రోడ్లు సిసి రోడ్లతో శాశ్వత ప్రాతిపదికన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం 108గా పనిచేసిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యేకు గ్రామాల అభివృద్ధి పైన విజన్ లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, చెక్‌డ్యాములు కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో కాంగ్రెస్ నాయకులు రైతులను దోచుకుంటున్నారన్నారు. ఖానాపురం మండలంలో అకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ప్రతి మహిళకు. వృద్ధులకు, బాకీ పడ్డ సొమ్మును చెల్లించిన తర్వాతనే కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో మనం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఓడిసిఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ జెడ్పిటీసీ, క్లస్టర్ బాధ్యులు, గ్రామాల ఇన్చార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా యూత్ నాయకులు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల, గ్రామ కమిటీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించిన

## -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ

బయ్యారం,జూన్18,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ బుధవారం మండలంలోని బయ్యారం, కొత్తపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఈ పథకంలో క్షేత్రస్థాయిలో పనులు పురోగతిలో ఉన్నాయని ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం క్షేత్రపర్యటనలు చేస్తూ ప్రభుత్వ లక్షాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతంగా అయ్యేటట్లుగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, పంచాయతీ సెక్రటరీలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం పెద్దచెరువు అక్రమ మట్టి నిల్వలపై అధికారుల చర్యలు శూన్యం

## -అధికారుల కనుసన్నల్లోనే మట్టితోలకాలు జరిగాయా..?

బయ్యారం,జూన్18,ప్రభాతవార్త:



బయ్యారం పెద్దచెరువులో కొంతమంది ఇటుకబట్టి వ్యాపారులు ఎటువంటి అనుమతి లేకుండా చెరువు మట్టిని తరలిస్తూ చెరువు మెట్ట భూముల్లో డంపులుగా నిల్వ చేసుకుంటున్నారని మంగళవారం వార్త దినపత్రికలో కథనాన్ని ప్రచురించినా అధికారులు చర్యలు తీసుకోవడానికి ముందు,వెనుక ఆడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో చెరువులోనే జెసిబి యంత్రాలు ట్రాక్టర్ల సహాయంతో యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ మూలపోచారం సమీపంలో డంపులుగా నిల్వ చేస్తున్నారు. దీనిపై మైనింగ్‌శాఖ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలో అధికారులు పట్టించుకోవాల్సి ఉన్నా వారు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఎంటని, వారి కనుసన్నల్లోనే ఈ తంతు జరుగుతుందా అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖల అధికారులు అక్రమ మట్టితోలకాలపై, మట్టి డంపుల నిల్వలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,జూన్18,ప్రభాతవార్త:

హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 30న జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు సంఘాలు, పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వేణుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్‌యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల కృష్ణయాదవ్, యాదవులు తుప్పతూరి యాకన్న, కుమ్మరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా కొరకు ధరకాస్తు చేసుకోవాలి

## -ధరఖాస్తుకు ఈ నెల 20న చివరి తేది

## -మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్18,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుభరోసా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో వారు మాట్లాడుతూ 2025-26సంవత్సరానికి సంబందించి 5-6-2025నాటికి భూభారతిలో ధరణి పాస్‌బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం అయిన రైతులు పథకానికి అర్హులన్నారు. ఇట్టి రైతులు సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి భూమిపాస్‌బుక్/డిజిటల్ సంతకం అయిన కాపి, ఆధార్‌కార్డు, బ్యాంకుఖాతా నకలు తోపాటు పూర్తిగా నింపబడిన ధరఖాస్తు ఫారంతో తమ క్లస్టర్ పరిధిలోని ఏఈవోకు ఈ నెల 20వ తేదీ లోపు ఇవ్వాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్

## -జి.మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.మహేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి మహబూబాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 107మంది లబ్ధిదారులకు రూ.1,082,412/-విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం మరో 69మంది లబ్ధిదారులకు రూ.21,17,00 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపెతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్‌రావు, గుగులోతు వెంకట్‌నాయక్, రాంరెడ్డి, నాయుడు, ఆకుల రాజు, అబ్దుల్ నయీం, నాళ్ల లక్ష్మినారాయణ, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రక్తబంధమే యమపాశమైన వేళ

## -అన్నను హతమార్చిన తమ్ముళ్లు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మానవత్వాన్ని మంటలో కలిపి సొంత సొదరున్ని కడతేర్చిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో సంచలనం రేపింది. జిల్లాలోని సీరోలు మండలంకేంద్రంలో వ్యక్తి దారుణ హత్యతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రక్తసంబందమే యమపాశమై సొంత సొదరున్ని కడతేర్చారు. భూవివాదాల కారణంగా వల్లపు కృష్ణ(43) అనే వ్యక్తిని తన సొంత సొదరులు కత్తితో పొడిచి హత్యచేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### మహిళలను పారిశ్రామికవేత్తలుగా

# అభివృద్ధి పరచాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన మహిళలకు అవగాహన:**

**డిఆర్డిఎ డిఆర్డిఓ కౌసల్యాదేవి**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 18 ప్రభాతవార్త :*




వీ హబ్ (ఉమెన్ హబ్ మినిస్టర్ ఆఫ్ ఐ టి ఈ అండ్ సి గౌట్ ఆఫ్ తెలంగాణ) సహకారంతో డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక బృందాల లక్ష యంతో ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎమ్మెస్ ఎం ఇ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ లీలీలీని నిధులతో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ ఎమ్మెస్ఎం లకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహి ళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ !! డైవర్సిఫికేషన్, బ్రాండింగ్, మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ తెలిపారు. ఈరోజు నిర్వహించిన ఈ బూట్కంప్ లో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో కౌసల్య దేవి, జనరల్ మేనేజర్ రమేష్ కుమార్ ఇండస్ట్రీస్ వీ హబ్ టీమ్ పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## సి సి కేమారాలను ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలి

**బాధితుడు డిమాండ్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో ఎల్కతుర్తి గ్రామ శివారులోని సర్వే నంబర్ 603లో గల వ్యవసాయ భూమి గత 30 ఏళ్ల కిందట నుండి సేద్యం చేస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు నా యొక్క వ్యవసాయ భూమిలో ఉన్న సిసి కెమెరాలను గుర్తుతెలియ వ్యక్తులు ధ్వంసం చేశారని నరిగే ఐలయ్య తండ్రి కట్టయ్య ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి నాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా బాధితుడు తెలిపారు.. సిసి కెమెరాతో పాటు రెండెకరాల పంటను కూడా ధ్వంసం చేశారని బాధితుడుఆవేదనతో తెలిపారు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గాని బాటసారుల ఆధారంగా గాని వారిని గుర్తించి నాకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అనంతరం మీడియాతో వివరించారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన బల్దియా కమిషనర్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



బల్దియా కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్బుధవారం హన్మకొండ లోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా సి పి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ విజయకుమార్ ఇంద్రమ్మఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంపై సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ మండలానికి 428 మందికి ఇల్లు లేని నిరుపేదలకు సాంక్షన్ కాగా వివిధ గ్రామాలలో 305 మంది లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని ఉన్నారని 128 మంది లబ్ధిదారులు పెండింగ్లో ఉన్నారని ముగ్గురు లబ్ధిదారులు గోడలు వరకు వచ్చాయని కొంత మంది లబ్ధిదారులు బేస్మెంట్కు వచ్చాయని ప్రభుత్వ ఆదేశాల మేరకు 45 రోజుల్లో ఇండ్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా అన్నారు ఇసుక కోసం 8 ట్రాక్టర్ల వరకు ఫ్రీగా వివిధ దశల్లో ఉన్న ఇండ్ల కోసం సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో ఎమ్మార్వో ఆదేశాల మేరకు అథరైజ్డ్ ద్వారా ఇసుక ట్రాక్టర్లనుత సద్వినియోగం చేసుకోవచ్చని అలాగే వర్షాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని త్వరగా పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ విజయకుమార్ మీడియాతో వివరించారు.

## జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ!

**కలెక్టర్ ఆదేశానుసారం ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో**

**జిల్లా కలెక్టర్, డీఈఓ జ్ఞానేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు.**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 17 ప్రభాతవార్త :*




ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీని కల్పించాలని టీఎస్ జేయు జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ను వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం తక్షణమే స్పందించిన డీఈవో ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్ జేయు నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నాయకులు మాట్లాడుతూ... జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఈఓ జ్ఞానేశ్వర్లకు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ రైతు సంఘం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లోని నకిలీ విత్తనాలు వానాకాలం సీజన్లో ఎక్కువగా ప్రత్తి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు విత్తనాలు రైతులు కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. అధికారులు వ్యాపారులపై చూసి చూడనట్టు దాడులు చేస్తున్నారు. అదేవిధంగా వ్యవసాయ పనులు చేసుకుంటూ రైతులపై పిడుగులు పడడం తాము నమ్ముకున్న చేన్లోనే ప్రాణాలు పోవడం బాధాకరమని ఆయన అన్నారు. అదిలాబాద్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు విత్తుతున్న రైతులపై పిడుగు పడి ఇటీవల ఆరుగురు చనిపోయారు. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. విపత్తులను అడ్డుకోవడం ఎవరివల్ల కాదు సహజ సిద్ధమైన వానలు దూరమై అకాల వర్షాలు పడుతున్నాయి. దీనికంతటికి మారిన వాతావరణ పరిస్థితులు జాతీయ విపత్ నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు 2000 మందికి పైగా పిడుగు పడి చనిపోతున్నారు. వాన కంటే ముందు ఉరుములు మెరుపులతో పిడుగులు పడుతున్నాయి. దీంతో జనంతో పాటు మూగజీవాలు ఆవులు, గొర్రెలు, మేకలు బలైపోతున్నాయి. ఇంతటి విధ్వంసాన్ని సృష్టిస్తున్న పిడుగుపాటు నుంచి రైతాంగాన్ని ప్రభుత్వం కాపాడి రైతుల కోసం పలు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు

## అక్రమ నిల్వ అంబర్ ప్యాకెట్లు పట్టివేత

*భీమదేవరపల్లి జూన్ 18 ప్రభాతవార్త:*

కొత్త కుండ లోని మార్ట్ లో అక్రమంగా నిల్వ ఉన్న అంబర్ ప్యాకెట్లను పట్టుకున్నారు. బుధవారం రోజున స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం టాస్క్ ఫోర్స్ తో కలిపి తనిఖీలు చేపట్టగా కొత్తకొండ గ్రామంలోని ఉన్న సూర్య మార్ట్ లో 12 వేల విలువ కలిగిన కాలం చెల్లిన శీతల పానీయాలు, బిస్కెట్లు, 10వేల విలువ కలిగిన అక్రమంగా నిలువ ఉన్న అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకోగా మార్ట్ అధినేత అనిల్ పై రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది టాస్క్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన వారందరికీ ఇండ్లు ఇవ్వాలని సీఎం దిష్టిబొమ్మ దహనం

**నర్మెట, జూన్ 18 ప్రభాతవార్త :**
అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎన్నికలహామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం మండలకేంద్రం చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. రైతు భరోసా, రెండులక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతన్నను



నిండా ముంచారని ఆరోపించారు. కాంగ్రెస్ కమిటీ సిఫారసు పాత్రలు ఉన్నవారికి ఇండ్లు ఇవ్వడం సరికాదని తెలిపారు. వికలాంగులు, వితంతువులు, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు రాజ్యమైన శ్రీనివాస్, ధరావాత వినోద్, రాజు, మెతుకు సిద్ధులు, చెవుల రాజు, పాతూరి నారాయణరెడ్డి, గంగం గాల్‌రెడ్డి, సుధాకర్, రమేష్, ముఖ్యర సంపత్, బైక్ రంజిత్, కపిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల జమ హర్షణీయం



**రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :**
చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకంలో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని ఇందులో భాగంగా వానాకాలనికి సంబందించి పంట పెట్టుబడి సాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం హర్షనీయమని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీప్రభాకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకి కట్టుబడి రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించినందుకు జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. భారతదేశచరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, సన్న వడ్లకు 500 బోనస్, రైతు భరోసా, బీసీ,ఎస్సీ,ఎస్టీలకు రుణాలు, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇం డ్ల పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరువరని ఎ ా ం ు అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీగ్రామానికి తీసుకు వెళ్లి ప్రజలకు వివరించి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త చాటాలని వారు నాయకులకు సూచించారు.

## కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :**
తెలంగాణలో జానపద కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. బుధవారం నిడిగొండ గ్రామంలో బోనాలు, కోలాటం మహిళా కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇంతటి గొప్ప కార్యక్రమానికి అవకాశం ఇచ్చినటువంటి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ పత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి కళాకారునికి అండదండగా ఉంటానని, ప్రభుత్వంచే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఊర సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎండి షహనాబి, జిల్లా నాయకులు కాసర్ల రమేష్, శంకర్, రాజు, కోలాట మాస్టర్, జిల్లా నాయకులు ఊర శివ మారెపాక కుమారస్వామి, అండాలు, యాదలక్ష్మీ, స్వర్ణ రేణుక, రజిత, కవిత, మంజుల, అనిత సోమలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అందరికి ఇవ్వాలి



**బచ్చన్నపేట, జూన్ 18 ప్రభాతవార్త :**
ఇందిరమ్మ ఇండ్లు అందరికి ఇవ్వాలని తెలంగాణ టైలర్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి అన్నారు. బచ్చన్నపేటలో తెలంగాణ టైలర్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి మాట్లాడుతూ టైలర్లకు ఇప్పటివరకు ఏ గవర్నమెంట్ ఆదుకోలేదని, ఇప్పుడు రేవంత్‌రెడ్డిని కోరేది ఒకటే తెలంగాణలోని టైలర్లకు ప్రతీఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుకుంటున్నా అలాగే రాజీవ్ యువవికాస్ కింద ప్రతీఒక్కరికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 50ఏళ్లు నిండగానే ప్రతీఒక్క టైలర్లకు పింఛన్ ఇవ్వాలని, రెడీమేడ్ దుస్తులవల్ల పనిలేక చాలామంది హైదరాబాద్‌లో ఏదో పని చేసుకుంటు గడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో రాజు, టైలర్ నరసింహులు, సుధాకర్ పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో శంకుస్థాపనలు చేసి వదిలేశారు

**తుర్కపల్లి, జూన్ 18 ప్రభాతవార్త**
ఉత్సవ విగ్రహాలుగా వెక్కిరిస్తున్న అభివృద్ధి పనులుచాలెంజిగా తీసుకొని పూర్తి చేయనున్న రేవంత్ సర్కార్‌వాసాల మర్రి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నేటి మంత్రి రాకతో నెరవేరనున్న కసాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఆనాటి సీఎం కేసీఆర్ శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలు. నేడు ఉత్సవ విగ్రహాలుగా వెక్కిరిస్తున్నాయి .ఇది ఎక్కడో కాదు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామం యాదాద్రి పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్న ఈ గ్రామాన్ని గత ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ఆశయంతో ఆనాడు దత్తత తీసుకున్నారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో అనేక అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీనికి అన్నిటికీ ప్రధాన కారణం నిధులు లేవని అధికార యంత్రాంగం స్పష్టంగా వెలుబుస్తున్నారు. ఇదిలా ఉంటే సీఎం స్థాయిలో దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామం రాష్ట్రస్థాయిలోనే ఇతర గ్రామాలను ఆదర్శంగా నిలుస్తుందని కన్న కలలు అడియాశలుగా మిగిలిపోయాయి. కనీసం దత్తత గ్రామంలో ఏ ఒక్క లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవు. వాసాలమర్రి గ్రామంలో రాష్ట్రస్థాయిలో కేసీఆర్ పర్యటనతో ఒక గుర్తింపు వచ్చినప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో నిలిచింది. వాసాలమర్రి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ సీఎం హోదాలో వేసిన శంకుస్థాపనలు ఉన్న శిలాఫలకాలకు పరిమితమైనాయి. ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండల పర్యటనలో భాగంగా వాసాలమర్రి గ్రామ పరిస్థితిని ఆలేరు



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని గుడిసెలేని గ్రామంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా నేడు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తూ పట్టాల పంపిణీ కార్యక్రమానికి సాక్షాత్తు ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తుండడంతో అక్కడి ప్రజల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా తీరని ఉన్నాయని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు

జనగామ వార్త

## ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ బాలుర కళాశాల జనగామలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన జూనియర్ ఫిజిక్స్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్ తెలిపారు. ఫిజిక్స్ సబ్జెక్టులో 50మార్కులతో పీజీ పూర్తి చేసి బి.ఎడ్ అర్హత కలిగి 44సంవత్సరముల వయసులోపు వారు బోధనలో మూడు సంవత్సరముల అనుభవం కలిగి ఉండాలని అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారే దరఖాస్తు చేసుకోవాలని అధికారి తెలియజేశారు. దరఖాస్తులను ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలలోపు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్25 లో అందచేయాలని మరిన్ని వివరములకు 9951933034, 9059679793, 9346951278 నంబర్లకు సంప్రదించాలన్నారుఇతర వివరములకు కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## నిరుపేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



**బచ్చన్నపేట, జూన్ 18 ప్రభాతవార్త :**
నిరుపేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కట్కూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదవాడు సొంతింటి కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం కట్కూర్ గ్రామంలో పలువురి ఇంద్రమ్మ లబ్ధిదారులకు భూమి పూజచేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేర్యాలమార్కెట్ కమిటీ చైర్మన్ నల్లా నాగుల శ్వేతా వెంకటచారి, గ్రామశాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేయించిన ఎస్ఐ నగేష్



**నర్మెట, జూన్ 18 ప్రభాతవార్త :**
నర్మెట-జనగామ ప్రధాన రహదారిలో నర్మెట మండలకేంద్రానికి సమీపంలో కంకర తేలి రోడ్డు గుంతలై ప్రమాదంగా మారింది. దీంతో గత కొద్ది రోజులుగా పలు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పడంతో పలువురు వాహన ఛోదకులు గాయాల బారిన పడ్డారు. దీంతో స్పందించిన స్థానిక ఎస్సై ఎన్.నగేష్ బుధవారం హనుమంతపురం నివాసి పట్టభద్రుడు చల్లా వెంకటేష్ సహకారంతో తారురోడ్డు మరమ్మత్తు చేపట్టారు. పలువురు వాహన చోదకులు ఎస్సైకి ధన్యవాదములు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందించారు. అనంతరం అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య(ఏఐఎఫ్‌డీఎస్) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కార్పొరేట్ విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009



విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయాలని అధికారులను కోరారు. జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మాదిరిగానే ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, డివిజన్ పరిధిలో ఉన్నటువంటి హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటి సభ్యులు కళ్లెపెల్లి రాకేష్, ఏఐఎఫ్‌డీడబ్ల్యూ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు మార్త సుద, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

**-పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**

నెక్కొండ, జూన్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని పత్తిపాక, కస్నతండా గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి.సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, గుంటూరుపల్లి ప్రభాకర్‌రావు, పత్తిపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ ఉసిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, కాస్నతండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ సర్పంచ్ బాలాజీ, ఉపసర్పంచ్ తులసిరాం, వెంకన్న, రవి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త

పట్టణంలోని ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుదవారం పరామర్శించారు. పట్టణంలోని 8వ వార్డు స్థానికులు వేల్పుల సాంబయ్య ఇటీవల మృతిచెందగా



వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలోని శాంతినగర్ 7వ వార్డులో గద్దల కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ప్రచార కార్యదర్శి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బండి ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, ఆకుల ప్రభాకర్, జన్ను సురేందర్, కందికొండ శ్రీను, బగ్గీ రాజు, రాజేందర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో బీసీ రాజ్యాధికార సభ్యత్వ నమోదు

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త



పట్టణంలోని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవియాదవ్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సిలువేరు ద్రోణాచారి ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని బీసీలందరు ఏకతాటిపైకి రావాలని కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నర్సంపేటలో నేటికి 1500 సభ్యత్వాలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల కొమ్మా లు, చీర పద్మ, రమేష్, సిలువేరు మానస ఓదెల రంజిత్, సాంబలక్ష్మి, మండల ఐలమ్మ, ఓదెల నగేష్, రమ, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఫోటో గ్రాఫర్స్

ఖానాపురం, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ జాలి శ్రీనివాస్‌గౌరీ దంపతుల కుమార్తె చరణ్య నూతన వస్త్రలంకరణ కార్యక్రమానికి మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ హాజరై



ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి చరణ్యను ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు తడుగుల స్వామి, ఉపాధ్యక్షులు జాడి కిరణ్, ప్రధాన కార్యదర్శి తూటికుమార్, కోశాధికారి పొలదాసరి రవి, గౌరవాధ్యక్షులు భయ్య శ్యామ్‌లు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్లు జాడి వెంకటేష్, కల్లెపు రాజు, వాసు, శ్రీనివాస్, రాజేందర్, నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నోడిని ఆదరించాలి సున్నం పెట్టాలని చూస్తే ఉరికించాలి

**-గోనెల కుమారస్వామి ముదిరాజ్**

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త



ఆకలితో ఉన్నోడిని ఆదరించి ఆకలి తీర్చాలని..సొంత కాళ్ళపై నిలబడే శక్తిని ఇవ్వాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి,ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనెల కుమారస్వామి ముదిరాజ్ అన్నారు.అదే అన్నం పెట్టిన చేతికే సున్నం పెట్టాలని చూస్తే ఊరి అవతల దాకా ఉరికించాలని స్పష్టం చేశారు.సతీమణి పూర్ణిమ, కుటుంబ సభ్యులతో కలిసి ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లికి బుధవారం మోనం సమర్పించారు.నర్సంపేటలో ఉన్న తమ నివాసం నుంచి అమ్మవారి గుడి వరకు డప్పు చప్పుళ్లు,కోలాటలతో ధూంధాంగా అమ్మవారికి బోనం తీసుకెళ్లారు.బోనం సమర్పించిన అనంతరం కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దమ్మ అనుగ్రహం కులస్తులతో పాటు ప్రజలందరిపైన ఉండాలని కోరారు.ముఖ్యంగా అమ్మ అనుగ్రహంతో ముదిరాజ్ కులస్తులు అభివృద్ధి పథంలోకి రావాలని ఆకాంక్షించారు.ముదిరాజులు న్యాయం,ధర్మం పాటిస్తారని,ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటారని స్పష్టం చేశారు.అయితే అటువంటి కులం వారికే కష్టాలు వస్తే పట్టించుకునేవారు కరువయ్యారని పేర్కొన్నారు.రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం వస్తున్నారే తప్పితే తమ సంక్షేమం పట్టించుకోవట్లేదు అని చెప్పారు.తెలంగాణలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను అడుగడుగున అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గోనెల యుగంధర్, సుమలత, నాయిని సతీష్, గిన్నె ఐలయ్య, నవీన్‌లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్య వృద్ధ దంపతులకు ఆపన్నహస్తం

నల్లబెల్లి, జూన్ 18, ప్రభాతవార్త



అభాగ్య వృద్ధ దంపతులకు ఆపన్నహస్తం అందజేసిన ఉబుంటు టీం. నల్లబెల్లి మండలం రాంపూర్ గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధ దంపతులకు మేకల రాములు-కనకమ్మల దయనీయ పరిస్థితిని గురించి ఎబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ఉబుంటూ(యూబియుఎన్‌టియు టీమ్) స్వచ్ఛంద సేవా సంస్థ టీం సౌజన్యంతో వారికి రూ. 10000 నగదు, రూ.2500ల విలువైన నిత్యవసర సరుకులు టార్పలిన్ పరదా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఎబియస్‌ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్‌బాబు, స్థానికులు గోనెల సాంబయ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు,11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డే కుమారస్వామి తండ్రి వడ్డే వీరయ్య ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కీ.శే.వీరయ్య కుమారులు వడ్డే కుమారస్వామి.వడ్డే సదానందం,వడ్డే యాకేందర్‌లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములకల మనీష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు అనిశెట్టి జీవన్, బత్తుల రవి, చెన్నబోయిన సాయిశ్రావణ్ దాస్, నీరటి శివ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొరిగిన మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి

**పీపుల్స్ వార్ లో చేరిన ముగ్గురు సోదరులు**

**శోకసంద్రంలో మునిగిన కుటుంబసభ్యులు, బంధుమిత్రులు**

**ఉలిక్కిపడిన వెలిశాల**

*టేకుమట్ల జూన్ 18 ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి మృతి. నాడు విప్లవ బీజాలు నాటిన వెలిశాల నేడు శోకసంద్రంలో మునిగింది. భూస్వామ్య పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా, తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న ఆ గ్రామ ముద్దుబిడ్డ, అజ్ఞాత వైపు అడుగులు వేసి ఏనాడు వెనుదిరిగి చూడలేదు. పోరుబాటలోనే అంచెలంచెలుగా ఎదిగి, చివరికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నేలకొరిగాడు. మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి అలియాస్ గణేశ్.. గాజర్ల రవి మృతి చెందాడన్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగారు..

**ఆపరేషన్ కగార్......**

మావోయిస్టులకు శాపంలా మారింది. వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇ వాళ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మారెడుమిల్లి అటవీ ప్రాంతంలోని కొయ్యలగూడెం సమీపంలో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెలిశాల కు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ తో పాటు మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా మరో దళ సభ్యుడు కూడా మృతి చెందినట్లుగా తెలుస్తోంది. అయితే,



ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు తిరీ47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు

**.......ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చలకు..**

గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఆయన సోదరులు గాజర్ల సారయ్య అలియాస్ , భాస్కర్ అలియాస్ ఆజాద్, గాజర్ల అశోక్ (ఐతు) కూడా మావోయిస్టు పార్టీలో పని చేశారు. సోదరుడు గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ గతంలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నాళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యాడు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004, అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ పాల్గొన్నారు. ఆ శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు.

జయశంకర్ వార్త



## అడిషనల్ ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు

*భూపాలపల్లి రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లో అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్ ను లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అజ్మీర్ తిరుపతి నాయక్ లు కలిసి అడిషనల్ ఎస్పీ గారిని శాలువాతో సన్మానించి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్, ఐక్యవేదిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ ను కలిసిన జనక్ ప్రసాద్

*భూపాలపల్లి, జూన్ 18, ప్రభాతవార్త*



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ - ఐ ఎన్ టి యు సి తరఫున నూతన డైరెక్టర్ (పర్సనల్ అండ్ వెల్ఫేర్ అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రు ,తిలీ ను సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గౌరవప్రదంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ పాల్గొనగా, సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేయాలని నూతన డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అధ్యక్షుడిగా గుమ్మడి సత్య నారాయణ ఎన్నిక

*చిట్యాల, జూన్ 18 ప్రభాతవార్త:*

చిట్యాల మండల పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ , సీడ్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గుమ్మడి సత్యనారాయణ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సర్వరాజు, ప్రధాన కార్యదర్శిగా పువ్వాటి హరికృష్ణ, సహాయ కార్యదర్శిగా కైరిక కిషన్ రావు, కోశాధికారిగా జిన్ని వేణు, కార్యవర్గ సభ్యులుగా మేకల శ్రీనివాస్, గంజి రవీందర్, జోవ్వ భానుచందర్, మారెళ్ళ దేవేందర్ రెడ్డి, గుండెబోయిన మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిషేధించిన పురుగు మందులను, విత్తనాలను, ఎరువులను అమ్మకూడదనీ, ఇందుకోసం అందరూ సహకరించాలని తెలిపారు.



## కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

*భూపాలపల్లి, జూన్ 18, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు నియంత్రించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపరిడెంట్ రాజన్నకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతూ అక్రమంగా లక్షల రూపాయలను దోచుకుంటున్నారని అన్నారు.విద్యా అర్హత లేని వారితో విద్య బోధన చేయిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పేదలకు 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని విద్యాలయాలను వ్యాపార సంస్థలుగా మార్చుకున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పేద విద్యార్థులకు ఫీజులో 25!! రాయితీని కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు 50!! ఫ్లీజు లో రాయితీ కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రవీణ్ జోసెఫ్ లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు.కునూరి భగత్, మేడి శేఖర్, దొంతరపోయిన అజయ్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

**ఇన్చార్జి ప్రధానోపాధ్యాయ్యు రఘుపతి**

*చిట్యాల, జూన్ 18 ప్రభాతవార్త:*



మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ క్రీడలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ రఘుపతి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ దొరకడం ఒక వరమని దాని ద్వారా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాల నుండి 55 మంది విద్యార్థులు మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కు హాజరైనారని తెలిపారు ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు 9 క్రీడ అంశాలలో ఫిజికల్ టెస్టులను నిర్వహించి మండలం నుండి పదిమంది బాలురను పదిమంది బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారనీ చెప్పారు. సందర్భంగా మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి పాల్గొన్న విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్లను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్ నూకల లింగయ్య , సరూప రాణి, గాజర్ల శ్రీనివాస్ ఉమా, సంగా రఘుపతి ఉపాధ్యాయులు సదయ్య, అనిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా చంద్రయ్య

*భూపాలపల్లి, జూన్ 18, ప్రభాతవార్త*



భూపాలపల్లి ది కాకతీయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవసారి మేకల చంద్రయ్య భారీ మెజార్టీతో గెలుపొందారు. బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో లారీ యజమానులు అధిక సంఖ్యలో హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో అధ్యక్షులుగా మేకల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఎనగంటి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అన్వర్ పాషా సహాయ కార్యదర్శిగా రాసలింగమూర్తి, కోశాధికారిగా రాకేష్ ఎన్నికయ్యారు. రెండవసారి ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన లారీ యజమానులకు మేకల చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. లారీ యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు తొలగిన అడ్డంకులు

### రైతు భరోసా కొరకు ధరకాస్తు చేసుకోవాలి

### -మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్

*మరిపెడ,జూన్18,ప్రభాతవార్త:*



మరిపెడ మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుభరోసా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో వారు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబందించి 5-6-2025నాటికి భూభారతిలో ధరణి పాస్‌బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం అయిన రైతులు పథకానికి అర్హులన్నారు. ఇట్టి రైతులు సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి భూమిపాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకుఖాతా నకలు తోపాటు ధరఖాస్తు ఫారం సంబందిత వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతుభరోసా డబ్బులు పొందిన రైతులు నూతనంగా ఎటువంటి జీరాక్స్‌లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వారి వెంట మరిపెడ ఎఈవో రవికుమార్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు తొలగిన అడ్డంకులు

*మరిపెడ,జూన్18,ప్రభాతవార్త:*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని రాంవిలాస్ బజార్‌లో గత మూడు సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న ఇళ్లను బుధవారం మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి తన సిబ్బంది, జెసిబి సహాయంతో తొలగించారు. ముందుగా మా ఇళ్లను తొలగించవద్దని కాలువపై కుటుంబ సమేతంగా బైటాయించారు. పోలీస్ అధికారులు వారికి నచ్చజెప్పి వారిని బలవంతంగా లాకెళ్లి రోడ్డు వెడల్పుకు అడ్డుగా ఉన్న ఇళ్లగొడలను, స్లాబ్‌లను, డ్రైనేజీ కాలువపై వేసిన రాళ్లను తొలగించారు. సుమారు గంట సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నప్పటికీ అధికారులు, పోలీసుల చొరవతో ఇంటి యజమానులకు నచ్చజెప్పి తొలగించారు. దీంతో గత మూడు సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్న రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయని వీది ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు రోడ్‌కు ఇరువైపుల డ్రైనేజీ కాలువలు నిర్మించి సిసి రోడ్డు వేయాలని వీదివాసులు కోరుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనుల్లో సిఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సైలు సతీష్‌కుమార్, సంతోష్, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటి సిబ్బంది, ఫైర్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న గార్లమండవాసి గంగావత్ వెంకన్న

*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని శంషాబాద్ ఏయిర్‌పోర్టు అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న గార్లమండలానికి చెందిన గంగావత్ వెంకన్న మృతిచెందిన బాలిక అంబులెన్ ఖర్చులు భరించి మానవత్వాన్ని చాటుకున్నారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన తాటి రామారావు కూతురు మంజీర కాచనపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఈక్రమంలో బాలిక మంజీర కిడ్కి సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో పొందుతు మృతిచెందింది. ఈవిషయాన్ని తెలుసుకున్న మండలవాసి ఏయిర్ పోర్టు అధికారి, మోటివేషనల్ స్పీకర్ గంగావత్ వెంకన్న ఆసుపత్రికి వెళ్ళి తల్లిదండ్రులను పరామర్శించి, మృతిచెందిన మంజీర ఆత్మకు శాంతిచేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి మనోధైర్య అందించి మృతదేహాన్ని సొంతూరు పోలంపల్లి తీసుకెళ్ళడానికి అంబులెన్స్ ఖర్చులు చెల్లించి ఉదారస్వభావాన్ని చాటుకున్నారు.

## విద్యార్థుల నమోదు నూరుశాతం పూర్తి చేయాలి

### -జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి దేశిరాంనాయక్

*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*



బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు నూటికి నూరుశాతం పూర్తిచేసి విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని మహబూబాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి. దేశిరాంనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని శేరిపురం గ్రామపంచాయితీ మద్రిగూడెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన పాఠశాలను అకస్మికంగా సందర్శించి తనిఖి చేశారు. ఈసందర్భంగా తరగతి గదులను, టాయిలెట్, వంటగదిని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బడిబాటలో పిల్లల నమోదును పెంచాలని, పిల్లలు సక్రమంగా పాఠశాలకు వచ్చేవిధంగా చూసుకుంటు హాజరుశాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గితే సుదూర ప్రాంతాలకు డిప్యూటేషన్ పంపించడం జరుగుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి బోర్‌బావి పనిచేయడం లేదని దీంతో మద్యాహ్న బోజనానికి విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది అవుతుందని, మరమ్మతులు చేపట్టాలని పాఠశాల ప్రదానోపాధ్యాయులు గుగులోత్ బాలాజీ జిల్లాఅధికారికి విన్నవించి వివరించడం జరిగింది. దీనికి జిల్లా అధికారి సానుకూలంగా స్పందించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనులను పరిశీలించారు. ఎస్‌సిఆర్‌పి మాళోత్ బిచ్చా నాయక్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేసిన లైజన్ ఆఫీసర్లు

*కొత్తగూడెం, జూన్ 18 - ప్రభాతవార్త:*

రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్లను సింగరేణి ఎస్‌సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, లైజన్ ఆఫీసర్, సింగరేణి ఎస్‌సి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందంసింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్‌లో బుధవారం తనిఖీ చేశారు. సింగరేణి ఎస్‌సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్, సింగరేణి ఎస్‌సి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందం సింగరేణి సంస్థ రిక్రూట్మెంట్ సెల్ నందు అంతర్గత. ఎక్సటర్నల్ నోటిఫికేషన్ లకు సంబందించి రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ సెల్ బెర్నడెట్ నికోలస్ గారు మాట్లాడుతూ రోస్టర్ రికార్డు ల తనిఖీ అనంతరం సింగరేణి సంస్థ రిక్రూట్మెంట్ సెల్ నందు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అన్ని రోస్టర్ రిజిస్టర్లను లను సక్రమముగా నిర్వహిస్తున్నట్లు ఎస్‌సి చీఫ్ లైజన్ ఆఫీసర్ మరియు వారి సభ్యుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్‌సి చీఫ్ లైసన్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ మణుగూరు దుర్గం రామచందర్, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ సెల్ బెర్నెడెట్ నికోలస్, కార్పోరేట్ ఎస్‌సి లైసన్ ఆఫీసర్ జి.మాలకొండయ్య, ఎస్సి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వేంకటేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, కమిటీ సభ్యులు పి.అంకుష్, బి.విజేందర్, సిహెచ్.నాగరాజు, డి.ప్రవీణ్ కుమార్, ఎం.మధు కృష్ణ, ఏ.రాంచందర్, పిఓఏ సిహెచ్ వెంకట రమణ మరియు రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



## స్వచ్ఛ మిత్ర కార్మికులకు ప్రత్యేక దుస్తుల పంపిణీ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 18 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత ను పాటించేలా చెట్లను సంరక్షించేలా ప్రత్యేక కార్మికులను ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో వీరు పని చేస్తారు. స్వచ్ఛ మిత్రగా పేర్కొన్న వీరికి నేడు ప్రత్యేక నూతన దుస్తులను కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్ అందజేశారు

## బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్బారావు మృతికి బండారు దత్తాత్రేయ సంతాపం

*కొత్తగూడెం, జూన్ 18 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు.మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిరని, వారు నిస్వార్థంగా సేవలందించారని ఆయన అకాల మృతి తనను తీవ్ర బాధకు గురిచేసిందని దత్తాత్రేయ పేర్కొన్నారు. మారెమల్ల సుబ్బారావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. మారెమల్ల సుబ్బారావు మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తీరని లోటు అని దత్తాత్రేయ వారి సేవలను కొనియాడారు. ఆయన మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

## కొట్లాట కేసులో రౌడీ షీటర్ రిమాండ్

### - వివరాలు వెల్లడించిన ఎస్సై రమాదేవి

*కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 18 - ప్రభాతవార్త:*

మహిళను కొట్టి గాయపరిచిన కేసులో రౌడీ షీటర్ మాలోత్ విజయ్ కుమార్ ను సుజాతనగర్ పోలీసులు మంగళవారం రాత్రి రిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలం, హరిలాల్ తండా గ్రామానికి చెందిన మాలోత్ అరుణ అనే మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని, అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ మాలోత్ విజయకుమార్, అతని తల్లి మాలోత్ గోపి, అదే గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ లు ఈనెల 3 వ తేదీన, బీరు సీసాతో దాడి చేసి కొట్టారనీ , గొడవను ఆపడానికి వచ్చిన మాలోత్ నారాయణ, బద్రి, సుశీల లను కూడా కొట్టి గాయపరిచినారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విషయమై సుజాతనగర్ ఎస్సై లీ. రమాదేవి కేసు దర్యాప్తు చేసి, మాలోత్ విజయ్ కుమార్, మాలోత్ సంతోష్, మాలోతు గోపీలను మంగళవారం అరెస్టు చేసి, కొత్తగూడెంలోని కోర్టు ముందు హాజరు పరిచి, రిమాండ్ కు తరలించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి వెల్లడించారు. ఈ కేసులో ముద్దాయి మాలోత్ విజయ్ కుమార్ గతంలో కూడా పలు కొట్లాట కేసులలో ముద్దాయిగా ఉన్నందున, అతని మీద సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఇదివరకే రౌడీషీట్ కూడా ఓపెన్ చేసి ఉంది. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఎవరైనా ఏదైనా కొట్లాటలు, గలాటాలు, గొడవలు చేసినట్లయితే వారి పైన చట్టపరమైన తగు చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సైరమాదేవి ఒక ప్రకటనలో హెచ్చరించారు. అలాంటివారు, ఇకనుండి అయినా మంచి ప్రవర్తన కలిగి ఉండవలసిందిగా సుజాతనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

మరిపెడ,జూన్18,(ప్రభాతవార్త):



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 12న పాఠశాలలు పునప్రారంభం అయినప్పటికీ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పెద్దపులి బసు, నరేష్, వంశి, వీరేందర్, సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను మూసివేయాలి

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,జూన్18,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పర్మిషన్ లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే మూసివేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది గిరిజనుల భూములను కబ్జాచేసి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను నిర్మించి నడిపిస్తున్నారని ఈ స్కూల్‌పై జాతీయ ఎస్టి కమిషన్‌లో కేసు పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్కూల్ యాజమాన్యానికి సోకాజ్ నోటీసులు పంపించినా అవేవి పట్టించుకోకుండా స్కూల్‌ను నడిపిస్తున్నారన్నారు. ఎలాంటి పర్మిషన్ లేని స్కూల్‌ను తక్షణమే మూసివేయాలని లేనియెడల శాంతియుత పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు. భూక్య శ్రీను, భూక్య రవీందర్‌నాయక్, హరినాయక్, మల్సూర్‌నాయక్, రవినాయక్, బాలాజినాయక్, బిక్షంనాయక్, మహేశ్వరి, అనూష, తారాబాయి, రూప్లి, పద్మ, కల్పన, శాంతి, బుజ్జి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియాణాం నయనం ప్రధానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త :

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వాసన్ ఐకేర్ వారి సౌజన్యంతో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేయగా కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు సీనియర్ కంటి వైద్య నిపుణులు డా.కె.రాజ్ కుమార్‌చే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది, విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా వాసన్ ఐకేర్ వారి ఉచిత కంటి వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అనంతరం డా.కె.రాజ్ కుమార్ మాట్లాడుతూ అడిగిన వెంటనే మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రిన్సిపల్ జ్యోతికి కృతజ్ఞతలు. వాసన్ ఐ హాస్పిటల్ నందు క్యాంపు ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఓపి చూడడమే కాకుండా కంటి అద్దాలపై, శస్త్ర చికిత్సలపై 10రాయితీ ఇవ్వబడును. వాసన్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. డా.అనూష వివేకానంద, ప్రవీణ్ కుమార్, వాసన్ ఐకేర్ సిబ్బంది కిరణ్, చేతన్ కుమార్ పాల్గొన్నారు.



## ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌ఫ్లాగ్ డే ఫండ్‌కు ఒకరోజు బేసిక్‌పే విరాళం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త :




కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది తమ ఒక రోజు బేసిక్ పే రూ.3,07,610అర్మేడ్ ఫోర్సెస్ ఫ్లాగ్‌డే ఫండ్"గా, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షం లో, విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణా రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పి.రమేష్ కుమార్ కు విరాళం అందచేసినట్టు అసోసియేషన్ అఫ్ కాకతీయ యూనివర్సిటీ (అకుట్) అధ్యక్షులు ఆచార్య బి.వెంకట్రామరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సైనికులు అంటే గౌరవం అని, వారి సేవలు చిరస్మరణీయము అని, దేశ ప్రజల అంతర్గత, బహిర్గత భద్రతలో సైనికులు సర్వీస్‌లో ఉన్నప్పుడు, సర్వీస్ పూర్తి చేసిన తరవాత కుడా సేవలు ప్రజలకు అందిస్తున్నారు అన్నారు. తెలంగాణా రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పి. రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందం గా సేకరించిన సైనిక వెల్ఫేర్ ఫండ్‌ను సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని, దీని విషయంలో పారదర్శకత, జవాబుదారితనం ఉంటుంది అని, సైనిక వెల్ఫేర్ ఫండ్ కు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్నాయి అని, వారి అభివృద్ధి, ఉపాది కోసం ఎన్నోస్కీంల కోసం ఖర్చు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. సత్యశ్రీ, ఎం.రమేష్ కుమార్, ఎ. సుధాకర్, కే.సుమన్ పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో యోగాదినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త :

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ2025 వేడుకల్లో భాగంగా యూనివర్సిటీ మహిళా కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో యోగా సాధన కార్యక్రమంను ముందుగానే నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ యోగా అంటే జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం, క్రమశిక్షణను పాటించడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ఉదయాన్నే మేల్కొనడం, సరైన ప్రణాళిక చేసుకోవటం,ఈ అలవాట్లు కలిసి మన శారీరక, మానసిక శ్రేయస్సుకు దోహదం చేస్తాయి, ఇది యోగా యొక్క నిజమైన సారాంశం అని విద్యార్థులను చైతన్య పరిచారు. రిసోర్స్ పర్సన్, ప్రఖ్యాత యోగా గురువు శ్రీనివాస్ తన ప్రసంగంతో విద్యార్థులను ఉతేజపరిచారు. యోగాను క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా అనేక రకాల వ్యాధుల బారిన పడకుండ కాపాడుకోవచ్చు అని, గుండె జబ్బులు, మధుమేహం, థైరాయిడ్ అసమతుల్యత, పిసిఓడి ఇతర మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వంటి ఆరోగ్య పరిస్థితులను నివారించడం లో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్, ఎస్,ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. కవిత, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జీఎంపీఎస్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 18



గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య పిలుపునిచ్చారు బుధవారం మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య మాట్లాడుతూ జూన్ 22వ తేదీ ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎస్సిఎల్ కళ్యాణ మండపం కంకర బోర్డ్ లో జిల్లా మహాసభ జరుగుతుంది ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు వచ్చిన ఫలితాలు పై చర్చించి రానున్న మూడు సంవత్సరాల కాలంలో జరగబోయే ఉద్యమాల పోరాటాల గురించి కులం చర్చించనున్నారని ఈ మూడో మహాసభలకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లె గోపాల్, పుడతా రవీందర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారు కావున రాష్ట్రం నుంచి వచ్చిన నాయకులు ప్రొఫెసర్లు సలహాలు సూచనలు ఇస్తారని కావున ఈ మహాసభలకు అన్ని మండలాల నుండి గ్రామాల నుండి గొల్ల కురుమలు సొసైటీ అధ్యక్షులు గొల్ల కురుమ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు జక్కుల శ్రీను, సురబోయిన యాకన్న,కట్ల శ్రీను,నర్రా ఐలమల్లు, కొట్టం అశోక్, జక్కుల ఐలయ్య ,మదర్,కట్ల ఐలు, కొమ్ముల, కుమార్, ఎల్లయ్య,యకన్న తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ నూతన మెడికల్ అసోసియేషన్ ఎన్నిక

మరిపెడ,జూన్18,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటిలో బుధవారం కరుణ మినీ ఫంక్షన్ హాల్లో జిల్లా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మరిపెడ మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌవర అధ్యక్షులుగా జక్కుల అశోక్(శ్రీబాలాజిమెడికల్), అధ్యక్షులుగా గాండ్ల రాజు(శ్రీనివాస్ మెడికల్), ఉపాధ్యక్షులుగా మూడ్ శ్రీకుమార్, అజ్మీర నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గొడుగు శ్రీను, సహాయ కార్యదర్శిగా నిరంజన్‌రెడ్డి, కోశాధికారిగా ఇంజమూరి మధు, హరిప్రసాద్, సభ్యులుగా కిరణ్, గంగరాజు, వెంకటేష్, వీరభద్రం, పాషా, ఈసి మెంబర్స్‌గా గణేష్, రవి, గౌరవ సలహాదారులుగా వేణు, రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మా వేతనాలు ఇప్పించండి

*గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు జెడ్పీ హైస్కూల్‌లో ప్రైవేటు టీచర్లుగా విధులు నిర్వహించిన తమకు రావాల్సిన వేతనాలను ఇప్పించి న్యాయం చేయాలంటూ సదరు ఉపాధ్యాయులు అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, గూడూరు తహసిల్దార్ నాగభవాని, ఎమ్మీఓ రవికుమార్‌లకు బుధవారం వారు వినతిపత్రాలు అందజేసారు. పొనుగోడు పాఠశాలను దత్తత తీసుకున్న వ్యక్తి తమను ప్రైవేటు ఉపాధ్యాయులుగా పాఠశాలలో నియమించారని, కాగా గత విద్యా సంవత్సరానికి సంబంధించి 7 నెలల జీతాలు ఇవ్వకుండా ఆపారని, ఎన్నిసార్లు అడిగినా ఇవ్వడం లేదని వినతిపత్రంలో ఆరోపించారు. వేసవి సెలవులకు ముందు వీరు పాఠశాల వద్ద నిరసన కూడా తెలిపారు. ఆ



తర్వాత కూడా జీతాల చెల్లింపులో కాలయాపన చేస్తున్నారని, వేతనాలు అడిగితే దుర్భాషలాడుతున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు తమకు న్యాయం చేయాలని, బకాయి వేతనాలు ఇప్పించాలని ప్రైవేటు టీచర్లుగా పని చేసిన అనిల్, రమ్య, స్వాతి, హుస్సేన్, భవాని, శైలజ, శోభలు విజ్ఞప్తి చేసారు.

## నకిలీ దందాను అరికట్టాలి

*గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త*

రైతును నట్టేట ముంచే విధంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో వ్యాపారులు కొనసాగిస్తున్న నకిలీ దందాను వెంటనే అరికట్టాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సనప పొమ్మన్న, బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. ఈమేరకు బుధవారం గూడూరు తహసిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వనతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో మార్కెట్‌లో నకిలీ, కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు యథేచ్ఛగా అమ్ముతున్నారని, దీని కారణంగా పంట దిగుబడులు రాక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గ్రామాల్లో మిర్చి విత్తన కంపెనీల, వ్యాపారుల ఏజెంట్లు తిరుగుతూ నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని, కొంతమంది రైతులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని




ఆరోపించారు. ఇలాంటి వ్యాపారులపై పిడి చట్టాన్ని ప్రయోగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. వ్యాపార సంస్థలను సీజ్ చేయాలన్నారు. అదేవిధంగా ఎస్సీఎస్టీ పేద రైతాంగానికి ప్రభుత్వమే నేరుగా విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు ఉచితంగా అందజేయాలన్నారు. ఏజెన్సీలో అటవీ హక్కుల చట్టం ప్రకారం భూభారతిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, జోగ రణధీర్, దారం నరేష్, పడిగె శ్రీను, మన్యం నారాయణ, బానోతు లాలు, కృష్ణ, వెంకటనర్సు, పున్నయ్య, రికాష్, అజిత్, సారయ్య పాల్గొన్నారు.

## తిమ్మాపురం అటవీగ్రామంలో చివరి సదస్సు

*గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త*

ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టానికి సంబంధించి మండలంలో పెన్నెండు రోజులు పాటు నిర్వహించిన రెవెన్యూ సదస్సులు బుధవారం నాటితో ముగిసాయి. మండలంలోని మొత్తం 25 రెవెన్యూ గ్రామాల్లో ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వివిధ భూమి సమస్యలకు సంబంధించి 2వేల పైచిలుకు ధరఖాస్తులు రైతుల నుండి అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. తహసిల్దార్ నాగభవాని, డిప్యూటీ తహసిల్దార్ కోమలల ఆధ్వర్యంలో రెండు బృందాలు ప్రతి రోజు రెండు గ్రామాల చొప్పున ఈ సదస్సులు నిర్వహించారు. ఈనెల 6న బొల్లెపెల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఎమ్మెల్యే మురళీనాయక్, 11న మట్టెవాడలో జరిగిన రెవెన్యూ సదుస్సును జిల్లా కలెక్టర్



అద్వైత్‌కుమార్‌సింగ్‌లు సందర్శించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఇదిలా ఉండగా చివరిరోజు బుధవారం మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామంలో డిటి కోమల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ గ్రామంలో 7 ధరఖాస్తులు మాత్రమే అందాయి. కాగా మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో అందిన సుమారు రెండు వేల పైచిలుకు ధరఖాస్తుల్లో ఎక్కువగా సాదాబైనామాకు సంబంధించినవే ఉన్నాయని తహసిల్దార్ నాగభవాని తెలిపారు.

# ఇది ఫైనల్ మ్యాచ్ చావో రేవో తెలుసుకుందాం

*జూన్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం తెలంగాణ మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజియన్ ఆత్మీయ కలయిక సమావేశం ఎండి గౌస్ అధ్యక్షతన హనుమకొండ నయీమ్ నగర్ లోని అరోమా ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించినారు. ఈ సందర్భంగా అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో త్వరలోనే సమ్మె కు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని ప్రభుత్వ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి ్మ పథకం ను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది ఆర్టీసీ కార్మికు లేనని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రావడానికి ప్రధాన కారణమైన ఆర్టీసీ కార్మికుల త్యాగాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వం 2021 పిఆర్సి, ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడం, యూనియన్ లను అనుమతించడం, యూనియన్ ఎన్నికలు నిర్వహించడం, కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, రిటైర్ అయిన కార్మికుల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర అనేక అంశాలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో త్వరలోనే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జేఏసీగా నోటీసువ్వాలని తమ జాక్ భావిస్తుందని అన్నారు. త్వరలోనే జేఏసీ నాయకులతో మాట్లాడి ఒకే తాటిపై సమ్మె నోటీసు ఇవ్వాలని ఇతర యూనియన్ లతో, జాక్ నాయకుల తో చర్చలు జరప నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రీజియన్ లోని తొమ్మిది డిపోల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్మికులు హాజరైనారు. సమావేశంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శంకర్, రాజలింగం, యాదయ్య, ఎం.డి నిరంజన్ , పి లక్ష్మయ్య, ఎంఆర్.రెడ్డి, రవీందర్ రెడ్డి తదితర రాష్ట్ర నాయకులతోపాటు వరంగల్ రీజియన్ ముఖ్య నాయకులు జితేందర్ రెడ్డి, గంభీర్ రెడ్డి సి.హెచ్. కిరణ్, ఎస్. కే. వై పాషా, ఆర్.వి. గోపాల్, ఎం.ఎస్. రావు, బి. ఆర్. కుమార్, ఎస్. వై. రెడ్డి, పి. పి. రెడ్డి, మూడు రమేష్, ఎల్. ఎల్. పతి, శివరాత్రి దుర్గయ్య, వెంకన్న, మల్లికార్జున్, మల్లయ్య, చంద్యా, వేముల రవి, అశోక్ రెడ్డి, జి నవీన్, జి ఆర్ స్వామి, సత్తయ్య, మల్లికార్జున్, మోహన్, పబ్బాల వెంకటేశ్వర్లు, ఎన్.వి రెడ్డి, మరియురాష్ట్ర కమిటీ, జోనల్, డివిజన్ , డిపో అధ్యక్ష కార్యదర్శులు, గ్యారేజ్ సెక్రటరీలు, ట్రెజరీలు, మరియు టిఎంయు వీరాభిమానులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై జై టిఎంయూ , ఆర్టీసీ టైగర్ అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, ఆర్టీసీ కార్మికుల ఆశాజ్యోతి అశ్వధామ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో సభా ప్రాంగణం హర్షద్వానాలతో దద్దరిల్లి మార్మోగినది. అనంతరం నూతన రీజినల్ కమిటీ వేయడం జరిగింది. టిఎంయు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వత్థామ రెడ్డి వరంగల్ రీజియన్ నూతన కమిటీకి అభినందనలు






## చెరువులో పడి బాలిక మృతి

*గంగారం జూన్ 18 ప్రభాతవాక్తోమాట్లాగూడెం*

పెద్దచేరువులో పడి బాలిక మృతి చెందిన సంఘటన గంగారం మండలంలోని కఠినగరం గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మూతి యశోదనరేష్ ల కూతురు శ్రావణి (12)బుధవారం ఉదయం స్నేహితులతో గ్రామం పక్కనే ఉన్న పెద్ద చెరువులోకి ఈతకు వెళ్లి లోతైన ప్రాంతానికి వెళ్లి మునిగిపోగా అక్కడే ఉన్న స్నేహితులు కేకలు వేయడం తో పక్క నే ఉన్న యువకులు వచ్చి శ్రవణిని బయటకి తీసి కోమాట్లాగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కొరకు 108లో నర్సంపేట కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది అని తెలిపారు శ్రావణి మృతి తో కఠినగరం గ్రామంలో విషాదఛాయలు ఆములుకున్నాయ్

## జన కులగణన గెజిట్ చారిత్రాత్మకం

*పరకాల జూన్ 18 (ప్రభాత వార్త)*



దేశ వ్యాప్తంగా జన కులగణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం తీసుకుని గెజిట్ విడుదల చేయడం చారిత్రాత్మకం అని పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజుల నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కులగణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కులగణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటున్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు. దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు, రిజర్వేషన్లు అభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందనీ అన్నారు.

## నకిలీ దందాను అరికట్టాలి

*గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త*

రైతును నట్టేట ముంచే విధంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో వ్యాపారులు కొనసాగిస్తున్న నకిలీ దందాను వెంటనే అరికట్టాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సనప పొమ్మన్న, బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. ఈమేరకు బుధవారం గూడూరు తహసిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వనతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో మార్కెట్‌లో నకిలీ, కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు యథేచ్ఛగా అమ్ముతున్నారని, దీని కారణంగా పంట దిగుబడులు రాక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గ్రామాల్లో మిర్చి విత్తన కంపెనీల, వ్యాపారుల ఏజెంట్లు తిరుగుతూ నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని, కొంతమంది రైతులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాంటి వ్యాపారులపై పిడి చట్టాన్ని ప్రయోగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. వ్యాపార సంస్థలను సీజ్ చేయాలన్నారు. అదేవిధంగా ఎస్సీఎస్టీ పేద రైతాంగానికి ప్రభుత్వమే నేరుగా విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు ఉచితంగా అందజేయాలన్నారు. ఏజెన్సీలో అటవీ హక్కుల చట్టం ప్రకారం భూభారతిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, జోగ రణధీర్, దారం నరేష్, పడిగె శ్రీను, మన్యం నారాయణ, బానోతు లాలు, కృష్ణ, వెంకటనర్సు, పున్నయ్య, రికాష్, అజిత్, సారయ్య పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమా

### జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్

*జూన్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రైతులకు పంటల సాగుకు ప్రభుత్వం రైతు భరోసా పథకంతో మద్దతుగా నిలుస్తుందని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు వానాకాలం పంట సాగులో పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతు భరోసా పథకం కింద హనుమకొండ జిల్లాలోని 1,28,900 మంది లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో రూ.108.51 కోట్లను జమ చేసిందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారు రైతుల ఖాతాల్లోనే నేరుగా రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని జమ చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ బుధవారం తెలిపారు.

# ఎసిబి వలలో చిక్కిన మరో అవినీతి తిమింగలం

**-80వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డ**

**-జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్**





*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:* రాష్ట్రంలో ఇటీవల పలు జిల్లాల్లో అధికారులు ఎసిబికి పట్టుబడుతున్నా అధికారుల్లో మాత్రం ఏటువంటి మార్పు రావడంలేదు. మహబూబాబాద్ జిల్లాలో వరుసగా ఎసిబి దాడుల్లో అధికారులు పట్టుబడుతున్నారు. జిల్లాలో సబ్‌రిజిస్టర్, ల్యాండ్ సర్వే శాఖలో మహిళా ఉద్యోగి, డిటివో అధికారి ఇంట్లో సొదాలు ఇలా వరుసగా దాడులు జరుగుతున్నా జిల్లాలో అధికారుల తీరు మాత్రం మారడంలేదు. ఈ క్రమంలో మహబూబాబాద్ విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఈ నరేష్ ఎసిబిలో చిక్కారు. ఏసీబి డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఒ కాంట్రాక్టర్ 2024-25కు గాను విద్యుత్ రిపైర్స్, మెయింటనెన్స్‌కు సంబందించి తక్కువ టెండర్‌తో సొంతం చేసుకోగా 20లక్షల వరకు ఏఈ, డిఈల పరిధిలో ఉండగా ఈ టెండర్ 20లక్షలు కంటే ఎక్కువ వర్క్స్ ఉండడంతో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ నరేష్ వద్దకు ఫైల్ పంపడం జరిగింది. ఈ క్రమంలో ఎస్.ఈ నరేష్ ఫైల్‌పై సంతకం పెట్టాలంటే సదరు కాంట్రాక్టర్ వద్ద రూ.లక్ష డిమాండ్ చేయగా అతను నా వద్ద డబ్బులు లేవని కేవలం రూ.20వేలు మాత్రమే ఉన్నాయని ఈ నెల 14న చెప్పగా రూ.20వేలు తీసుకొని మిగిలిన రూ.80వేలు తీసుకొని రావాలని తెలిపారు. దీంతో మిగిలిన డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక వరంగల్‌లో ఉన్న ఎసిబి కార్యాలయాన్ని సంప్రదించాడు. అతని పిర్యాదు మేరకు బుధవారం ఉదయం 8గంటలకు హస్తినాపురం లోని ఎస్.ఈ నరేష్ ఇంటి వద్ద సదరు కాంట్రాక్టర్ మిగిలిన డబ్బులు రూ.80వేలు ఇస్తుండగా మేము రెడ్‌హండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా పనులు చేయకుండా లంచం డిమాండ్ చేస్తూ టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని, ఎసిబి డీఎస్పి నెంబర్: 9154388912 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. బుధవారం పట్టుకున్న ఎస్.ఈ నరేష్‌ను నేడు వరంగల్‌లోని ఏసీబి కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :* స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కొరకు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు / విభాగాలు / సంస్థలు నివేదించిన వివిధ పోస్టులకు ప్రత్యక్ష నియామకం కోసం కమిషన్ ఓపెన్ కాంపిటీటివ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షను ప్రాంతీయ సంచాలకులు రగుల్ కె. ఐ.ఏ.ఎస్. ఆధ్వర్యంలో నిర్వహిస్తుందని, దీనికి గాను అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, పోస్టుల వివరాలు, వయోపరిమితి, అవసరమైన విద్యార్హత, చెల్లించాల్సిన రుసుము, పరీక్షా పథకం, దరఖాస్తు చేసే విధానము కొరకు ఈ క్రింద సూచించిన వెబ్సైట్ లో పూర్తి సమాచారం వివరంగా ఇవ్వబడిందన్నారు. " హెచ్‌టీటీపీఎస్://ఎస్ఎస్‌సి.జీఓవి.ఇన్ " అందుబాటులో ఉందని, అభ్యర్థుల డాష్‌బోర్డ్ తాజాదశ ఎంపిక పోస్టుల వివరాలు, నోటిఫికేషన్ లింక్ ఇవ్వడం జరిగిందన్నారు. దరఖాస్తులను కమిషన్ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి చివరితేది ఈనెల 23వ తేదీ అని, ఆన్‌లైన్ పీజు చెల్లింపు చేయడానికి చివరితేదీ ఈనెల 24వ తేదీగా పేర్కొన్నారు. దక్షిణ ప్రాంతంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష 24జూలై నుంచి 04ఆగస్టు వరకు (తాత్కాలికంగా) 24కేంద్రాలు/ నగరాలలో ఆంధ్రప్రదేశ్‌లో 12కేంద్రాలు, పుదుచ్చేరిలో 01కేంద్రం తమిళనాడులో 08కేంద్రాలు అండ్ తెలంగాణలో 03కేంద్రాలు గా సూచించారు. ఈ నోటిఫికేషన్ గురించి అవగాహన కల్పించడానికి, ప్రయోజనాలను పొందడానికి కాబోయే అభ్యర్థులు/ అభ్యర్థులలో (విద్యఅండ్ కార్మిక శాఖల ద్వారా) విస్తృత ప్రచారం చేపడుతున్నామన్నారు.

# జిల్లాలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జాడ ఎక్కడా..?

**- మెడికల్ షాపుల్లో నకిలీ మందులు అరికట్టాలి**

**- శాంపిల్ మందులు అమ్ముకుంటున్న మెడికల్‌షాపులు**

**- జీఎంపీఎస్ మండల కమిటీ డిమాండ్**



*రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :* రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం, మేకలగట్టు, రామరాయని బంగ్లా గ్రామాలలో ఐదో రోజున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) మండల కమీటి ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులు (సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డైరెక్టర్) కావటి యాదగిరి, మండల అధ్యక్షులు గుండా వెంకటయ్య, గద్ద రాజులు పాల్గొని మాట్లాడుతు మండలంలోని అనేక గ్రామాలలో గొర్రెలు, మేకలకు డాక్టర్లు రాసిన మందులు మెడికల్‌షాప్ లలో నకిలీ మందులు. కొత్త శాంపిల్స్ మందులు ఏరులైపోతున్నా జనగామ జిల్లాలో డ్రగ్ అధికారులు ఎక్కడ ఉంటున్నారో, ఏమీ చేస్తారో అసలు డ్రగ్స్ అధికారులు జనగామ జిల్లాలో ఉన్నారా...? అనికూడా ఎవరికీ తెలియడంలేదని, వారు ఎప్పుడు కూడ ఎక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు లేవు? ఎక్కడ గ్రామాలలో చూసినా శాంపిల్ మందులు మెడికల్‌షాప్ వారు గొర్రెల పెంపకందారులకు అమ్ముకుంటున్నారు. వెంటనే జిల్లాలో ఉన్న అన్ని పశువుల మెడికల్ షాప్‌లలో తనిఖీలు చేపట్టాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా ప్రభుత్వం ద్వారా గొర్రెలకు, మేకలకు, పాడిపశువులకు సరిపోను మందులు అందించి ఆదుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బక్క యాదగిరి, బక్క సాంబరాజు, పుట్టపాక సమయ్య, కడారి యాదగిరి, ఉడుత వేణుగోపాల్, ఉడుత సురేష్, దాసరి రవి, చీమల రవి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు పూర్తిస్థాయిలో శిక్షణపొంది రాణించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది లైసెన్సుడ్ సర్వేయర్లుగా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తుజ్యోతి (సీబీఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో గతనెల 26నుండి జూలై 26వరకు 50రోజుల పాటు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ సుహాసిని ఏడి సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండలతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు రాణించాలంటే పూర్తిస్థాయిలో శిక్షణ వినియోగించు కుంటేనే సాధ్యమవుతుందన్నారు. సర్వేయర్ల కొరత ఉందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు తప్పనిసరిగా రాణిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వంలోనే రెవెన్యూ శాఖలో ఎల్ఆర్ఎస్, మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్, జియోగ్రఫీ సర్వీసెస్, జిఎస్ మ్యాపింగ్ వాటిలలో సర్వేయర్ల ఆవశ్యకత ఉన్నందున భవిష్యత్తు ఉజ్వలంగా కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పరంగా కూడా సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. థియరీ అనంతరం కళాశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సర్వేయర్స్‌కు ప్రాక్టికల్స్ నిర్వహించడంతో కలెక్టర్ స్వయంగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సర్వే ఏడి మన్యంకొండశాఖ సిబ్బంది, సర్వేయర్లుగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తిచేయాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జనగామ పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ రోడ్లు భవనాలశాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈసందర్భంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లింగాలగణపురం మండలం నేలపోగుల గ్రామపంచాయతీలోని ప్రీ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి స్కూల్‌ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదేస్కూల్ ఆవరణలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నందున విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజయ్య, మండల విద్యాశాఖ అధికారి, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

*జూన్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అ ఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ పాల్గొన్నారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలారాజారాం యాదవ్ యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 30న ఇందిరా పార్క్ లో యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని రాజారాం యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు.హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. అలాగే జనాభా ధమాషా పద్దతిలో యాదవులకు రావాల్సిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలు లేకుండా బీసీలు 52!! ఉన్నారని, కానీ ఇప్పుడు ముస్లింలను కలుపుకొని 56!! బీసీలు ఉన్నారు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. యాదవులు, మున్నూరుకాపులు లేని మంత్రి మండలి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు మున్నూరుకాపులు కే కేశవరావు, డీఏస్ లాంటి వారు ఎన్నో సేవాలు చేశారని చెప్పారు. బీసీలకు మంత్రి మండలిలో సముచిత స్థానం కల్పించాలని బీసీ కులాల లెక్కన 9 మందికి చోటు కల్పించాలని కోరారు. యాదవులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. చరిత్రలో యాదవులు లేకుండా మంత్రి మండలి లేదని, యాదవ మంత్రి లేకుండా పాలన చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో కాంగ్రెస్ ఉద్దేశం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గీరబోయిన రాజయ్య యాదవ్,మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్, సిద్దిరాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, పృథ్వి యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, బండి పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## టి.ఎం.యు. వరంగల్ రీజియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్. కే. వై. పాషా, సి.హెచ్. జితేందర్ రెడ్డి

*జూన్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్. కే. వై. పాషా, సి.హెచ్. జితేందర్ రెడ్డి లు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మంగళ వారం హన్మకొండ నయీమ్ నగర్ లోని హోటల్ అరోమాలో ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. అశ్వద్ధామ రెడ్డి హాజరయ్యారు. సమావేశ ఉద్దేశించి అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ కార్మిక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వరంగల్ రీజియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో వరంగల్ రీజియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా ఎస్ కే వై పాషా, రీజియన్ ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్. జితేందర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ గా సి.హెచ్. కిరణ్, రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్. వి. గోపాల్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా బి.ఆర్. కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ప్రకటించారు.

## ట్రాఫిక్ అడ్డుగా ఉన్న ఫుట్ పాత్ షాపులను తొలగించిన హనుమకొండ పోలీసులు

*జూన్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండ చౌరస్తా బస్టాండ్ లో వాహనాల రద్దీదృష్ట బుధవారం హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి తో హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ కలిసి చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న షాపులు మరియు ఫుట్ పాత్ ను ఆక్రమించి రోడ్లమీద పెట్టే తోపుడుబండ్లను తీయించడం జరిగింది. ఆటో డ్రైవర్లకు కూడా అనవసరముగా రోడ్ల మీద ఆటోలు నిలుపకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని మరియు అక్కడ ఉన్న హాస్పటల్, హోటల్ మరియు లాడ్జి యజమానులకు రోడ్డుమీద వెహికల్స్ పార్కింగ్ చేనీయకుండా చూడాలని, ఒకవేళ వెహికల్ రోడ్డు మీద పార్కింగ్ చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి, హనుమకొండ పోలీస్ స్టేషన్ సిఐ మచ్చ శివకుమార్ లు తెలియజేశారు.

## అంగన్వాడీలో పిల్లలను చేర్పించండి

*బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త*



:అంగన్వాడి కేంద్రంలో పిల్లల్ని చేర్పించాలని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ జిల్లా అధికారి ఎన్. నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని కొండమడుగు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మంచి పోషకహారం అందించడంతోపాటు ఆటపాటల ద్వారా చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు అన్ని రకాల అభివృద్ధి చేరుకుంటారని అన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లల భవిష్యత్తు చాలా బాగుంటుందని తెలిపారు. సిడిపిఓ శైలజ గత సంవత్సరం అంగన్వాడికి పంపిన పిల్లల నుండి వివరాలను సేకరించారు. ఆయా కార్యక్రమాలు లు సూపర్వైజర్ కరుణ, అంగన్వాడీ టీచర్లు ఏ. శోభారాణి, రహీమున్నీసా బేగం ఎం. అనూష, ఉప్పల అమల, ఆయా పద్మ, గోపమ్మ, కే. విద్య తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తో సొంత ఇంటి కల

*బొమ్మలరామారం జూలై 18 ప్రభాతవార్త :*

పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు బుధవారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే పేదల పక్షామని సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమైందని ఆయన అన్నారు 10 ఏళ్ల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పండుగ జరుగుతుందని ఆయన అన్నారు.మండలం లోని మేడిపల్లి గ్రామంలో ఎస్సి కమ్యూనిటీహాల్ సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన సల్లూరి మాధవి రామచంద్రయ్య గారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ మండల పార్టీ అధ్యక్షులు సింగర్తి మల్లేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ కుమార్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల నాయక్ మహిళ అధ్యక్షురాలు ధీరావత్ సునీత సీనియర్ నాయకులు మోకు మధుసూదన్ రెడ్డి చీర సత్యనారాయణ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమాజిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్జూన్

*18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రైతులకు పంటల సాగుకు ప్రభుత్వం రైతు భరోసా పథకంతో మద్దతుగా నిలుస్తుందని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు వానాకాలం పంట సాగులో పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతు భరోసా పథకం కింద హనుమకొండ జిల్లాలోని 1,28,900 మంది లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో రూ.108.51 కోట్లను జమ చేసిందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారు రైతుల ఖాతాల్లోనే నేరుగా రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని జమ చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ బుధవారం తెలిపారు.

## వెల్మజాలలో వికసిత్ భారత్ రచ్చబండ

### మోడీ పాలనలో అభివృద్ధి పై విస్తృత ప్రచారం

*గుండాల జూన్ 18 ప్రభాతవార్త :*



నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పేర్కొన్నారు. వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం కింద గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మండల కో కన్వీనర్ చెర్లపల్లి కార్తిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించబడగా, ముఖ్య అతిథిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫకీర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, 11 ఏళ్లలో దేశాన్ని ఆర్థిక, సాంకేతిక, మోలిక రంగాల్లో ముందుకు నడిపిన విధానాలను ప్రజలకు వివరించారు.370 ఆర్టికల్ రద్దు – జమ్మూకశ్మీర్‌లో పూర్తిస్థాయి రాజ్యాంగ వయవస్థ అమలు.త్రిపుల్ తలాక్ రద్దు – ముస్లిం మహిళలకు న్యాయం.,రామ మందిర నిర్మాణం చేపట్టి దేశ ప్రజలు దశాబ్దాల కల నెరవేర్చడం జరిగిందన్నారుకేంద్రం అభివృద్ధికి పునాది వేస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల ను అమలు చేయడం పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజల్లో విస్తృత అసంతృప్తి నెలకొనిందని అన్నారు.వెల్మజాలలో సాగునీటి కొరత, రోడ్డు సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ముఖ్యంగా వెల్మజాల నుంచి గుండాలకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదనీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తాము ఈ విషయాన్ని సంబంధిత శాఖలకు నివేదించి త్వరగా పరిష్కారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోబీజేపీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీకాంత్ యాదవ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పరమేశ్వరి ,శక్తికేంద్ర ఇంచార్జ్ చుక్కల నవీన్మండల సీనియర్ నాయకులు నిమ్మల అవినాష్ రెడ్డి,సీనియర్ బీజేపీ నాయకుడు సంగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు